

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

బుధవారం 8-7-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

Dept. of Information and Public Relations, Hyd. A. P.

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* బసంత కుసుమాకర రస *
మూత్రవ్యాధులను, వార్ధక్య సంబంధమైన వ్యాధులను నశింపజేయును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా - 1.

కేవలం ప్రకటనద్వారా బ్లాకుల సంఖ్యను తగ్గించే హక్కు ప్రభుత్వానికి లేదు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు

పంచాయతీ సమితుల చట్టసవరణతో లోట్లు తీరవచ్చని ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, జూలై 7:

ఆంధ్రప్రదేశ్‌లో బ్లాకుల సంఖ్యను ప్రభుత్వము ఒక ప్రకటనద్వారా తగ్గించే అధికారము లేదని హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు తమకు తెలియవచ్చిందనీ, ప్రస్తుతము సభవారి ఎదుటవున్న పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల సవరణ బిల్లుద్వారా అటువంటి లోటు ఏదైనా వుంటే తీరుతుందనీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు.

ఈ బిల్లు చట్టము అయ్యేలోపల ఏమి చేయాలి అనే విషయమై రాష్ట్ర ప్రభుత్వమువారు ఆలోచిస్తున్నారు.

రిట్ దరఖాస్తులపై తీర్పు వివరాలు

1964 మే 15 వ తేదీ ప్రకటనద్వారా బ్లాకుల పంచాయతీసమితుల బ్లాకుల పునర్విభజన, పంచాయతీసమితుల పునర్నిర్మాణము చెల్లదంటూ వచ్చిన రిట్‌దరఖాస్తులను విచారిస్తూ నేడు న్యా. శ్రీ జగన్మోహన్‌రెడ్డి, న్యా. నల్లూరిస్వామిలు తీర్పు ఇచ్చారు.

ఆ పంచాయతీలను రద్దుచేసే అధికారము ప్రభుత్వానికి ఇచ్చేచట్టము పంచాయతీ చట్టములోలేదని న్యాయమూర్తులు తేల్చారు. పునర్విభజన ఫలితంగా 100 సమితులు పోయాయనీ, అందువల్ల 1964 మే 15వ తేదీ ప్రకటన సమితుల పునర్విభజన, పునర్నిర్మాణములకు సంబంధించినంతవరకు చెల్లదని న్యాయమూర్తులు తీర్పు చెప్పారు.

అయితే, న్యాయమూర్తులు, 14 రోజుల నోటీసుకాలమును మాఫీచేస్తూను, లిక్విడేటర్లకు వారిమీద అధికారాలువగైరాలుఇస్తూ జారీ అయిన ఆర్డినెన్సులు 1, 2 లు చెల్లలేదన్నారు.

పంచాయతీ పంచాయతీ సమితుల నియోజకవర్గాలనుగూర్చి ప్రభుత్వముచేసిన వుత్తర్వులెల్లా పేరదని నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చినదనే వార్తవచ్చినదనీ అందువల్ల ఈ ఎన్నికల ఫలితము ఏమి అవుతుందని ఇవాళ శాసనసభలో చర్చ జరుగుతూవుండగా శ్రీ కె. వి. నారాయణరెడ్డి అడిగారు. కాని ఆ ప్రశ్నకు సమాధానము రాలేదు.

పంచాయతీ సమితులు పరిషత్‌ల బిల్లు

ప్రాంతీయ సంఘానికి నివేదన

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్‌ల సవరణబిలును ఆంధ్రప్రదేశ్ శాసనసభ వారు నేడు ప్రాంతీయ సంఘానికి నివేదించారు.

పంచాయతీరాజ్య శాఖ మంత్రి డా॥ యం. ఎన్. లక్ష్మీనరసయ్య ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ చట్టము అమలులోకి వచ్చిన తరువాత ఏలిగిన యిబ్బందులు సవరించడానికి సవరణ బిల్లు వచ్చిందనీ, అనుభవములో వచ్చే యిబ్బందులను క్రమంగా సర్దుబాటు చేసుకోవడమే ప్రభుత్వం లక్ష్యమనీ అన్నారు.

శాసనసభదగ్గర సత్యాగ్రహం

హైదరాబాద్, జూలై 7: హరిజనులకు ఉద్యోగస్థులకు పేదప్రజలకు ప్రభుత్వము చేస్తున్న అన్యాయాలను రక్షణను తొలగించాలని శ్రీ గోవాడ నిరీక్షణరావు ఇవాళ శాసనసభదగ్గర ఒక అట్టను పట్టుకొని సత్యాగ్రహము చేశారు.

మోటార్ లాంచిపై బాంబు ప్రయోగం

50 మంది మృతి

జార్జిటౌన్, జూలై 7: గతరాత్రి డెమరారా నదిలో ప్రయాణం చేస్తున్న ఒక మోటారు లాంచీపై బాంబును ఒక దానిని ఎవరో విసిరిన సందర్భంలో సంఘటర్లిన ప్రమాదంలో 50 మంది మరణించినట్లు తెలియవస్తున్నది.

మెకంజీ అనే పోటి114 మైళ్లదూరంలో ఈ సంఘటన జరిగింది.

ఈ ప్రమాదంలో ఇంకా ఎక్కువమంది చనిపోయివుంటారని పోర్ట్ కమిషనర్ పీటర్ జాన్ డీవెస్ అంటున్నాగారు.

మెకంజీ పట్టణం జార్జిటౌన్‌కు 60 మైళ్ల దూరంలో డెమరారా నదిమీదవుంది.

బస్సు పతనం

5 గురు మృతి: 52 మంది క్షతగాత్రులు

శాన్ సాల్వడార్, జూలై 7: జూలై 5 వ తేదీనాడు పెరెజ్ అనే చోటికి దగ్గరగా ఒక బస్సు కొండ శిఖరంపింది క్రిందికి జారిపడగా అందులో ప్రయాణంచేస్తున్నవారిలో 5 గురు చనిపోయారు. 52 మందికి దెబ్బలుతగిలాయి.

డ్రైవర్ బస్సును తొందరగా నడిపిస్తున్నాడని, బ్రేకులు వేసినప్పుడు అది వంకర తిరిగిందని ప్రయాణీకులు చెబుతున్నారు.

'జూ'కు తెల్ల పులిని సేకరించే యత్నం

హైదరాబాదు, జూలై 6: హైదరాబాదు జంతుప్రదర్శనశాలకు ఒక తెల్లపులిని సంపాదించటానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని వ్యవసాయమంత్రి శ్రీ వీ.బంగారిరెడ్డి నేడు చెల్లడివేశారు.

భారతప్రభుత్వ సహకారంతో ప్రపంచంలోని వివిధప్రాంతాలకు చెందిన అరుదైన జంతువుల రకాలనుకూడా సంపాదించాలనుకున్నట్టు ఆయన తెల్పారు.

వాషింగ్టన్‌లో అధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్‌సన్ ఈ 2 వ తేదీన పౌరహక్కుల బిల్లుమీద సంతకం చేసిన అనంతరం నీగ్రో నాయకుడు శ్రీ మార్టిన్ లూథర్ కింగ్‌తో కరవాలం చేస్తున్న దృశ్యం. అమెరికా ప్రజాప్రతినిధుల సభ ఆ బిల్లును సవరించబడిన రూపంలో 2 వ తేదీన 289–126 గట్ల తేడాతో ఆమోదించింది (యు. పి. ఐ.)

బందిపోటుదొంగలకు, గంజాయి వ్యాపారానికీ మంత్రుల మద్దతు!

పంజాబు మంత్రివర్గం

శాఖల కేటాయింపు

చండిఘర్, జూలై 7: పంజాబు మంత్రిమండలిలో శాఖల విభజనపై నేడు ప్రకటన వెలువడింది.

ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ సాధారణ పరిపాలన పరిశ్రమలు, రవాణా, ఆహారం–సప్లయిలు, జైళ్లు–న్యాయశాఖలను తీసుకున్నారు.

శ్రీ దర్బారాసింగ్‌కు హోంశాఖ శ్రీ ప్రభోధ్ చంద్రకు విద్యాశాఖ, శ్రీ కపూర్ సింగ్‌కు ఆర్థికశాఖ, శ్రీ హరీందర్‌సింగ్‌కు రెవిన్యూశాఖ శ్రీ రిఖీరామ్‌కు సిటిపాలుదల విద్యుచ్ఛక్తిశాఖలు కేటాయించబడినాయి.

ఉపమంత్రి శ్రీ సుందర్‌సింగ్‌కు సంక్షేమ శాఖ, కార్మికశాఖ ఇచ్చారు.

ముఖ్యమంత్రి సలహాను అనుసరించి గవర్నర్ ఈశాఖల కేటాయింపు జరిపారు.

ఉత్తరప్రదేశ్‌లో నలుగురిపై ఆరోపణం

దర్యాప్తుకు నందా ఉత్తర్వు

లక్నో, జూలై 7: ఉత్తరప్రదేశ్ మంత్రులు నలుగురిపై వచ్చిన 'అవినీతి, ఆశ్రిత పక్షపాత' ఆరోపణలను దర్యాప్తు చేయవలసిందని దేశీయ వ్యవహారాలమంత్రి గుల్జారీలాల్ నందా ఉత్తరువు చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

బందిపోట్లకూ, సమాజ వ్యతిరేక శక్తులకూ ఆశ్రయ మిస్తున్నట్లూ, కుమారునికీ, ఇతర చుట్టాలకీ బస్సు పర్మిట్లు ఇప్పించినట్లూ ఒక మంత్రిపై ఆరోపించబడింది. వీటి దర్యాప్తుకు ముఖ్యమంత్రి సుచేతా కృపలానీ ఒక ఉన్నత పోలీసు ఉద్యోగిని నియమించారు.

గంజాయి దొంగ వ్యాపారంతో జోక్యం వున్నట్లు మరొక మంత్రిపై ఆరోపించబడింది. గూఢచారిశాఖవారు దీనిని దర్యాప్తు చేస్తున్నారు. ముఖ్యమంత్రికి అప్పుడే ఒక ప్రాథమిక నివేదిక అందింది. ఈ దర్యాప్తు పూర్తి కావటానికి ఇంకా కొన్నివారాలు పడుతుందిట.

ప్రభుత్వానికి చెందిన సిమెంటు, తదితర పరికరాలనూ వినియోగించుకొని ఒక బంగాళా నిర్మించుకొంటున్నట్లు వేరొక మంత్రిపై ఆరోపణ. ఆయన విస్తారంగా ఆస్తులు కూడా సంపాదించాడట. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఒక ఉన్నతోద్యోగి ఈ వ్యవహారం దర్యాప్తు చేయటానికి నియమిస్తున్నారు. (నాథన్)

అప్పులుతీర్చుకోవటానికి అదనపు సహాయం

బ్రిటన్ సంసిద్ధత: ఇతర ఋణ దాతలను ఒప్పించేందుకు యత్నం

న్యూఢిల్లీ, జూలై 7: భారతదేశం నాల్గవ ప్రణాళికాకాలంలో చెల్లించవలసి వుండే ఋణాలను చెల్లించేందుకుగాను బ్రిటన్ ప్రభృతి 'ఋణదాతలు' అధిక సహాయం చేయటం ఖాయమని అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసింది,

ఈ ఋణాల విలువ 300 కోట్ల డాలర్లు వుంటుందని ప్రపంచ బ్యాంకు అంచనావేసింది. ఇందులో 27.5 కోట్లు బ్రిటనుకే చెల్లించవలసి వుంటుంది. ఇతర ఋణదాతలు కూడా ఈవిధంగా చేయటానికి ఒప్పుకొంటే తాను ఈ మొత్తం అంతటికీ సరిపోను కొత్త ఋణాలను ఇవ్వగలదని బ్రిటన్ కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశం సందర్భంలో తెలియచేయగలదని అనుకొంటున్నారు. ఆర్థిక మంత్రి టి. టి. కృష్ణమాచారి ఈ విషయమై బ్రిటన్ ఖజానాశాఖ అధికారులతో చర్చించారు.

తిరుగువారం ఈ విషయం, ఆగస్టులో కౌలాలంపూర్‌లో జరిగే కామన్వెల్తు ఆర్థిక మంత్రుల సమావేశంలో చర్చకు వస్తుంది.

మళ్లీ సెప్టెంబరులో టోక్యోలో జరిగే ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశంలో ఇందుకు ఇతరదేశాలను ఒప్పించటానికి ప్రపంచ బ్యాంకు, బ్రిటన్, అమెరికా ప్రయత్నిస్తాయని తెలుస్తోంది.

ఈ ఋణాలను చెల్లించటానికి వలసిన మొత్తాన్ని వేరే సమకూర్చకపోతే భారతదేశానికు ఉన్నదానితో ఈ ఋణాలు చెల్లించుతుందనే, అప్పుడు అభివృద్ధి పథకాల నిర్వహణ కుంటుపడుతుందనీ ప్రపంచ బ్యాంకు అప్పుడే ఋణదాతలందరికీ తెలిపింది.

ఈ మొత్తాన్ని వేరే సమకూర్చితే నాల్గవ ప్రణాళికా కాలంలో తనకు సాలుకు 100 కోట్ల డాలర్ల సహాయం చాలునని భారతదేశం కూడా ఋణదాతలకు తెలిపింది.

ఋణాల చెల్లింపు విషయంలో గడువుపొడిగిస్తామని భారతదేశానికి ప్రపంచంలో మంచి కీర్తి వచ్చింది. అందువలనే ఈ విషయంలో తగు ఏర్పాట్లకు ఇప్పటినుంచీ ప్రయత్నించటం జరుగుతున్నది.

జార్జిటౌన్, జూలై 7: గతరాత్రి జరిగిన రాంచి సంఘటన అనంతరం మెకంజీ పట్టణంలో నిగ్రోలకూ, భారతీయులమధ్య కొత్తసంఘర్షణ ప్రారంభమైంది

ఆయుధ విసర్జనకు ఆరేండ్ల కార్యక్రమం

కామన్వెల్తు ప్రధానులకు కొత్త పథకం

లండన్, జూలై 6: ప్రపంచంలో ఆయుధ విసర్జనను 6 సంవత్సరాలలో 3 అంచెలుగా సాధించేందుకు ఒక పథకం తయారైంది.

బ్రిటన్లోని సమితి సమాజమూ, సమితి పార్లమెంటరీ బృందమూ కలిసి ఈ పథకాన్ని తయారుచేశాయి. దీనిని కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి సమర్పిస్తున్నారు.

9 అంశాలతోకూడిన ఈ పథకం ప్రకారం అస్త్రదేశాలలో అగ్రదేశాలకు గల స్థానరాలను 3 అంచెలలోనూ ఏతిపోసే ఏర్పాటు వుంది. నిరాయుధీకరణ సంప్రతింపులు జరుగుతూండగా సైనికవ్యయం ప్రస్తుత స్థాయిని మించిపోకుండా చూడాలని అన్నిదేశాలకూ అధ్యర్థన ఒకటి వుంది.

ఆకలి, అస్వస్థత, అజ్ఞానాల నిర్మూలనోద్యమం ప్రపంచమంతటా సాగించేందుకూ, సమితి సాంకేతిక సహాయ విస్తృత కార్యక్రమం, ప్రత్యేకనిధి నిర్వహణల గురించికూడా కొన్ని సూచనలను ఈ రెండు సంస్థలూ కామన్వెల్తు ప్రధానులకు అందజేశారు.

కమ్యూనిస్టు సిద్ధాంతాలపై తెనాలిసభరహస్యచర్చలు

బసవపున్నయ్య, నంబూద్రిపాద్ సమర్పించిన రెండు ముసాయిదాల పరిశీలన

విజయవాడ, జూలై 7: తెనాలిలో నేడు ప్రారంభమైన అతివాద కమ్యూనిస్టుల అఖిలభారత మహాసభలో–కమ్యూనిస్టు సిద్ధాంతాలకు సంబంధించిన రెండు పత్రాలను, కార్యక్రమ ముసాయిదాలు రెండింటిని క్షుణ్ణంగా చర్చించడం జరుగుతుందని కమ్యూనిస్టుపార్టీ అతివాద పక్షం ప్రతినిధి ఇక్కడ చెప్పారు.

ఆ ప్రతినిధి యింకా ఇలా అన్నారు: "ఇక ముందు జరుగబోయే పార్టీ సమావేశంలో విపులంగా చర్చించి తుదిసారిగా ఆమోదించే నిమిత్తము తెనాలి మహాసభలో పార్టీభవిష్యత్ వ్యవస్థ స్వరూపాన్ని స్థూలంగా, దిఙ్మాత్రంగా విపరించడం జరుగుతుంది.

సిద్ధాంతాలకు సంబంధించిన పత్రాల ముసాయిదాలు యింకా లభ్యమవ కావటంలేదు. కార్యక్రమ ముసాయిదాలు రెండూ ప్రతినిధులకు అందజేయడమైనది. ఈ రెండు కార్యక్రమాలలో ఒకదానిని 50 మంది అతివాద పక్షం ఉన్నప్పటికీ నాయకులు తయారుచేశారు. వీరిలో, పార్టీ జాతీయసమితి బహిష్కరించిన 32 మందిలో 31 మంది వున్నారు. 32 వ సభ్యుడు శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ రెండవ కార్యక్రమ ముసాయిదాను తయారుచేశారు. 50 మంది సభ్యులు తరఫున శ్రీ బసవపున్నయ్య ప్రచురించిన మొదటి కార్యక్రమాన్ని తయారుచేసేందుకు జరిగిన చర్చలలో శ్రీ నంబూద్రిపాద్ పాల్గొనలేదు. రెండు కార్యక్రమాలూ ముసాయిదాలే అంటూండడం తేడాయే లేదు. శ్రీ నంబూద్రిపాద్ తాను తయారుచేసిన ముసాయిదాలో జాతీయ ప్రజాస్వామ్యాన్ని ప్రకటించారు. కాగా శ్రీ బసవపున్నయ్య తదితరులు సమర్పించిన కార్యక్రమ ముసాయిదాలో 'ప్రజల ప్రజాస్వామ్యం' (శ్రీ నంబూద్రిపాద్) స్థానానికి అవసరాలకు నొక్కి వక్కాణించబడినది.

వచ్చే పార్టీ సమావేశంలో తుదిసారిగా ఆమోదించే నిమిత్తము ఒకేవిధమైన, అంగీకృత కార్యక్రమ ముసాయిదాను నిర్ణయించేందుకు తెనాలి మహాసభలో కృషిజరుగుతుంది. నిన్ననే 100 మందికి పైగా తెనాలివచ్చారు. బెంగాల్, అస్సాం, తమిళనాడు, కేరళనుండి మరికొందరు ప్రతినిధులు వస్తారు. తెనాలిలో యీ నెల 7 వ తేదీనుండి 11 వ తేదీవరకు 5 రోజులు రహస్య సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో 160 మంది ప్రతినిధులు పాల్గొంటారని భావించబడినది. ఈ నెల 12 వ తేదీన ప్రతినిధులు విడిపోయి, తెనాలి చుట్టుపక్కల బహిరంగసభలలో ఉపన్యసిస్తారు." (పి. టి. ఐ.)

కొత్తప్రాజక్టులుమంజూరు అయ్యే అవకాశంలేదు

పబ్లిక్ వర్క్సు మంత్రిప్రకటన

హైదరాబాద్, జూలై 6 పబ్లిక్ వర్కుస్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు శాసన సభలో కొత్త ప్రాజెక్టులు మంజూరు అయ్యే అవకాశం లేదనీ, సాంకేతిక సౌకర్యాలు ధన లభ్యతపై మంజూరు ఆధారపడి ఉండటం కారణమనీ తెలిపారు.

శ్రీ కొండయ్య (నట్టకు సమాధానముగా శ్రీ ఎల్లం ప్రాజెక్టుకు అనుమతి లభించినట్లు మంత్రి చెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణము మరుకుగా సాగించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌కు అదనముగా ఋణము ఇవ్వడానికి ఇతరులు ప్రభుత్వము అంగీకరించినట్లు శ్రీ పట్టాభిరామారావుకు మంత్రి తెలియజేశారు.

నాగార్జునసాగర్ మండి శీఘ్రంగా ప్రతిఫలము పొందే నిమిత్తము అదనముగా రు 10 కోట్లు గాని, లేదా 13 నుండి రు 16.78 కోట్లు గాని ఇచ్చిన వలసిందిగా భారతప్రభుత్వము కోరినట్లు భారత ప్రభుత్వము నుండి సమాధానము కోసము ఎదురుచూస్తున్నట్లు కూడా పబ్లిక్ వర్కుస్ మంత్రి చెప్పారు.

లాంపు ఎక్కువ కాంతివంతమైనది
ఎక్కువ కాలం మన్నుతుంది
ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
జి. ఎ. పరశురాం అండ్ కంపెనీ,
తిలక్ రోడ్డు, హైదరాబాద్ (ఆం. ప్ర.)
టూర్పు మరియు పశ్చిమ గోదావరి, కృష్ణా & గుంటూరుజిల్లాలకు టీఫ్ స్టాకిస్టులు:
మెసర్స్. స్టాండర్డు ఎలెక్ట్రిక్ కో, పార్కురోడ్డు, విజయవాడ.
—CHARI

పొగాకు మహాసభ

9-7-1964 వ తేదీ ఉదయం 9 గంటలకు

గుంటూరు ఎ. సి. కాలేజీలో

ప్రారంభకులు: గౌ॥ శ్రీ॥ మసూభాయిషా
(కేంద్ర వాణిజ్య శాఖామాత్యులు)

అధ్యక్షులు: గౌ॥ శ్రీ॥ కొత్త రఘురామయ్య
(కేంద్ర సమాచార శాఖామాత్యులు)

కేంద్ర డిప్యూటీ మంత్రులు శ్రీయుతులు
ఎస్. వి. రామస్వామి, ఫానవాడ్‌ఖాన్, డి. ఆర్. చవాన్
వివిధ శాఖలకు చెందిన ప్రధానోద్యోగులు,
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖామాత్యులు గౌ శ్రీ॥ ఎ బలరామరెడ్డిగారు.
పాల్గొనుదురు.

నాటు, వర్జీనియా పొగాకు రైతులు విరివిగా పాల్గొనవలయును.

ఆహ్వాన సంఘము.

* వర్గ ప్రకటనలు *

భారత ప్రభుత్వము
సర్వే ఆఫ్ ఇండియా

ఆంధ్రప్రదేశ్‌లో నివసించుచున్న విద్యార్థులు కుటుంబము/తెగల అభ్యర్థులనుండి "టాప్ టెన్ స్కూల్స్ టెన్ ఫ్రీ" ఉద్యోగులకు స్వదస్తూరీతో వ్రాయబడిన దరఖాస్తులు "డైరెక్టరు, ట్రేయినింగ్ డైరెక్టరేట్, సర్వే ఆఫ్ ఇండియా, పోస్టు బాక్సు నం. 124, హైదరాబాదు-29" (ఆంధ్రప్రదేశ్) వారికి 25-7-64 వరకు కోరబడుచున్నవి. ఉద్యోగములు తాత్కాలికమైనను స్థిరపరుపబడుటకు అవకాశము గలదు. విద్యార్థులు కుటుంబము మరియు విద్యార్థులు తెగల అభ్యర్థులకు ఒక్కొక్క తరగతికి 5 ఉద్యోగముల చొప్పున కేటాయింపబడినవి. జీతము: 2 సంవత్సరముల శిక్షణా కాలం వర్తింతము రూ. 150-5-175 లు మరియు కేంద్ర ప్రభుత్వ నిబంధనల ననుసరించి అలవెన్సులు యివ్వబడును. క్వాలిఫికేషన్ పొందిన మీదట అభ్యర్థులు 'సర్వే అధికారులు', గ్రేడు ఇవ్వబడి, సాధారణముగా తొండవ గ్రేడులో రూ. 205-7-240-8-280 స్కేలు మరియు కేంద్రప్రభుత్వ శాఖల్లో ప్రకారము సాధారణ అలవెన్సులు యివ్వబడుదురు. అభ్యర్థులు ఒక భారతదేశపు యూనివర్సిటీయొక్క యింటర్మీడియెట్ పరీక్షనుగాని, లేదా దానికి సమముగా గుర్తింపబడిన పరీక్షను పాఠ్య విషయములో లెక్కలు ఒకటిగా గల సైన్సులుగాని, లేదా ఒక సివిల్ యింజనీరింగ కాలేజీయొక్క అప్పర్ సబార్డినేట్ ఈ ఓవర్సీర్ సర్టిఫికేట్ పరీక్షను పాసయినగాని కలుగవలెను. ఉద్యోగములో నియమింపబడిన తరువాత ఒక వేలకు "సైరియోస్కోపిక్ ఫ్యూషన్ టెస్టు" జరుపబడును. ఒక వేళ కాలము తర్వాత తదుపరికూడా అభ్యర్థి "సైరియోస్కోపికల్ ఫ్యూషన్" చేయుటకు కేటాయించబడినట్లు గుర్తింపబడినయెడల అతడు కేటాయించి తొలగింపబడును.

వయస్సు: 1964 జూలై 1వ తేదీనాటికి 18 మరియు 30 సంవత్సరముల మధ్య యుండవలెను. అసాధారణ విషయములలో నిబంధనల ననుసరించి గరిష్ఠ వయఃపరిమితి సడలింపబడును. అభ్యర్థులు అవసరమగు విద్యా సంబంధమైన సర్టిఫికేట్లన్నియు తమతో కొనివచ్చెదరు. (వారు షెడ్యూలు కులములు లేదా షెడ్యూలు తెగలకు చెందినట్లు కులధృవీకరణ సర్టిఫికేట్‌తోబాటు ముఖ్యముగా పాఠ్య విషయములలో 'లెక్కలు' ఒకటిగాయున్నట్లు కోర్సు సర్టిఫికేటు)

ఇంటర్వ్యూ మరియు వ్రాతపరీక్ష హైదరాబాదులో జరుగును. ఆ తేదీలు "డైరెక్టరు, ట్రేయినింగ్ డైరెక్టరేట్, సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాదు" వారికి అభ్యర్థులకు తెలుపబడును. ఇంటర్వ్యూకు హాజరగు అభ్యర్థులకు, రాకపోకలకు సింగిల్ III వ తరగతి రైలు ప్రయాణపు టిక్కెట్లు (ప్యాసింజరు), తేదీ ఇవ్వబడినట్లు నిబంధనల వసరించి, వారు తాము చేసిన ప్రయాణము తాలూకు రైల్వే క్యాష్ రశీదులు/బస్సు టిక్కెట్లు దాఖలు పరచినమీదట యివ్వబడును. మొదట ఉద్యోగమున నియమింపబడునపుడు టి. ఎ. యివ్వబడదు. తగిన షెడ్యూలు కులములు / షెడ్యూలు తెగల అభ్యర్థులు దగ్గరలోవున్న ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజ్‌లో, ఈ ప్రకటన ను ఎంప్లాయిమెంటు ఆఫీసరువారి దృష్టికి తీసుకువచ్చి, తాము రిజిస్టరు కాబడలెను. అవసరమైన వివరములు కల్గిన దరఖాస్తులు పరిశీలింపబడవు. గవర్నమెంటు ఉద్యోగులు తగు మార్గముద్వారా దరఖాస్తు చేయవలెను. DA-25(56)/64

భారత ప్రభుత్వము
జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

అరుగురు అసిస్టెంటు స్టోరుకీపర్లు కావలెను. ఉద్యోగములు తాత్కాలికము, మరియు షెడ్యూలు తెగల / కులముల అభ్యర్థులకు కేటాయించబడినవి. జీతము: రూ. 130-5-160-8-256- ఇబి -8-280-10-300, మరియు మామూలుగా అలవెన్సులు. వయస్సు: 19 మరియు 28 సంవత్సరముల మధ్య యుండవలెను. కనీస విద్యార్హతలు: ఇంటర్మీడియెట్, సీనియర్ కేంబ్రిడ్జ్, హైయర్ సెకెండరీ సర్టిఫికెట్, అనగా పి.యు.సి., లేక దానికి సమానమైనది. కనీసము 1 సంవత్సరము స్టోరులో యింతకుముందు అనుభవము కలిగియుండవలెను. పనిచేయు ప్రదేశము: ఆరంభమున హైదరాబాదులో సిటీ యూనిట్లు, పేలుడు క్యాంపులలోను, అరణ్యములలోను, దూర ప్రదేశములలోను పనిచేయుటకు సంసిద్ధులై యుండవలెను. ఇండియన్ యూనియన్‌లో ఏ ప్రదేశమునకైనను బదిలీ చేయబడుటకు అవకాశముగలదు. ఉద్యోగమున ప్రవేశించక పూర్వము రూ. 1000 లు సెక్యూరిటీ డాబాలు చేయవలసియుండును. అభ్యర్థియొక్క నివాస స్థలమునకు దగ్గరి స్టేషనునుండి హైదరాబాదుకు దూరము 50 మైళ్లకంటె హెచ్చుగా నున్నయెడల రాకపోకలకు ఒక్క మూడవ తరగతి ప్యాసింజరు రైలు ఖర్చులు, రైల్వే అధికారిచే జారీచేయబడిన క్యాష్ రశీదును, మరియు అభ్యర్థి షెడ్యూలు కులములు / తెగలకు చెందునటకు నిదర్శనముగా, అర్హతగల అధికారిచే జారీచేయబడిన సర్టిఫికేటును దాఖలుచేసిన మీదట యివ్వబడును. ప్రభుత్వోద్యోగములో యున్నవారు తగిన మార్గము ద్వారా దరఖాస్తు చేయవలెను. మరియు ఇంటర్వ్యూ సమయమున వారి ఉద్యోగాధికారులచే, తమకు అభ్యంతరము లేనట్లు తెల్పు సర్టిఫికేటును దాఖలుచేయవలెను. దరఖాస్తులు "డైరెక్టర్, సదర్న్ రీజియన్, జియోలాజికల్ సర్వే ఆఫ్ యిండియా, హైదరాబాదు-28" వారికి చేయబడి, 1964 జూలై 27 వ తేదీలోగా వారికి చేరునట్లుగా పంపబడవలెను. దరఖాస్తులతోబాటు షెడ్యూలు కులములు/తెగల సర్టిఫికేటు యొక్కయు, పుట్టిన తేదీ, విద్యార్హతలు, పూర్వానుభవములు తెలియజేయు సర్టిఫికేట్లయొక్కయు, ఎటెస్టెడ్ కాపీలు జత పరుపబడవలెను. DA-25(55)/64.

భారత ప్రభుత్వము
జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

II వ గ్రేడ్ డ్రాఫ్ట్‌స్‌మెన్ 6 గురు కావలెను. షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులనుండి మాత్రమే ఒక్కొక్క ఖాళీ కేటాయింపు యియబడినది. ఈ ఉద్యోగములు తాత్కాలికములు. జీతము: రు 110-4-150-ఇబి-4-170-5-180-ఇబి-5-225 మరియు రూల్సు ప్రకారము మామూలు అలవెన్సులు లభించును. వయస్సు: 18 మరియు 25 యేండ్ల మధ్య వుండవలెను. షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులకు 5 యేండ్ల వరకున్నూ, మరియు యితర వర్గములకు చెందిన వారికి రూల్సు ప్రకారమున్నూ అగ్రగణ్యతనుగలదు. కనీస విద్యార్హతలు: మెట్రిక్యులేషన్ మరియు ఫైన్ ఆర్టిస్టిక్ డ్రాయింగ్, ఫోటో లిథో డ్రాయింగులు, మేథమేటికల్ డ్రాయింగులు, వివిధ స్కేల్సులు టోపోగ్రాఫికల్ మ్యాపులకు లేఅవుట్స్ వేయుట, బయోలాజికల్ మ్యాపులను స్కేల్సు ప్రకారము తగ్గించుట మొదలైన పనుల విషయములో గుర్తింపబడిన యేండ్ల అనుభవము. ఉద్యోగములో నియమింపబడిన తరువాత ఒక వేలకు "సైరియోస్కోపిక్ ఫ్యూషన్ టెస్టు" జరుపబడును. ఒక వేళ కాలము తర్వాత తదుపరికూడా అభ్యర్థి "సైరియోస్కోపికల్ ఫ్యూషన్" చేయుటకు కేటాయింపబడినట్లు గుర్తింపబడినయెడల అతడు కేటాయింపు తొలగింపబడును.

వయస్సు: 1964 జూలై 1వ తేదీనాటికి 18 మరియు 30 సంవత్సరముల మధ్య యుండవలెను. అసాధారణ విషయములలో నిబంధనల ననుసరించి గరిష్ఠ వయఃపరిమితి సడలింపబడును. అభ్యర్థులు అవసరమగు విద్యా సంబంధమైన సర్టిఫికేట్లన్నియు తమతో కొనివచ్చెదరు. (వారు షెడ్యూలు కులములు లేదా షెడ్యూలు తెగలకు చెందినట్లు కులధృవీకరణ సర్టిఫికేట్‌తోబాటు ముఖ్యముగా పాఠ్య విషయములలో 'లెక్కలు' ఒకటిగాయున్నట్లు కోర్సు సర్టిఫికేటు)

ఇంటర్వ్యూ మరియు వ్రాతపరీక్ష హైదరాబాదులో జరుగును. ఆ తేదీలు "డైరెక్టరు, ట్రేయినింగ్ డైరెక్టరేట్, సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాదు" వారికి అభ్యర్థులకు తెలుపబడును. ఇంటర్వ్యూకు హాజరగు అభ్యర్థులకు, రాకపోకలకు సింగిల్ III వ తరగతి రైలు ప్రయాణపు టిక్కెట్లు (ప్యాసింజరు), తేదీ ఇవ్వబడినట్లు నిబంధనల వసరించి, వారు తాము చేసిన ప్రయాణము తాలూకు రైల్వే క్యాష్ రశీదులు/బస్సు టిక్కెట్లు దాఖలు పరచినమీదట యివ్వబడును. మొదట ఉద్యోగమున నియమింపబడునపుడు టి. ఎ. యివ్వబడదు. తగిన షెడ్యూలు కులములు / షెడ్యూలు తెగల అభ్యర్థులు దగ్గరలోవున్న ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజ్‌లో, ఈ ప్రకటనను ఎంప్లాయిమెంటు ఆఫీసరువారి దృష్టికి తీసుకువచ్చి, తాము రిజిస్టరు కాబడలెను. అవసరమైన వివరములు కల్గిన దరఖాస్తులు పరిశీలింపబడవు. గవర్నమెంటు ఉద్యోగులు తగు మార్గముద్వారా దరఖాస్తు చేయవలెను. DA-25(56)/64

భారత ప్రభుత్వము
జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

II వ గ్రేడ్ డ్రాఫ్ట్‌స్‌మెన్ 6 గురు కావలెను. షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులనుండి మాత్రమే ఒక్కొక్క ఖాళీ కేటాయింపు యియబడినది. ఈ ఉద్యోగములు తాత్కాలికములు. జీతము: రు 110-4-150-ఇబి-4-170-5-180-ఇబి-5-225 మరియు రూల్సు ప్రకారము మామూలు అలవెన్సులు లభించును. వయస్సు: 18 మరియు 25 యేండ్ల మధ్య వుండవలెను. షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులకు 5 యేండ్ల వరకున్నూ, మరియు యితర వర్గములకు చెందిన వారికి రూల్సు ప్రకారమున్నూ అగ్రగణ్యతనుగలదు. కనీస విద్యార్హతలు: మెట్రిక్యులేషన్ మరియు ఫైన్ ఆర్టిస్టిక్ డ్రాయింగ్, ఫోటో లిథో డ్రాయింగులు, మేథమేటికల్ డ్రాయింగులు, వివిధ స్కేల్సులు టోపోగ్రాఫికల్ మ్యాపులకు లేఅవుట్స్ వేయుట, బయోలాజికల్ మ్యాపులను స్కేల్సు ప్రకారము తగ్గించుట మొదలైన పనుల విషయములో గుర్తింపబడిన యేండ్ల అనుభవము గాని డ్రాఫ్ట్‌మన్ షిప్ సర్టిఫికేటు పొందియుండవలెను. షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులు, వారికి సమీపమందున్న రైల్వేస్టేషన్ నుండి హైదరాబాద్‌కు రాకపోకలకు, సదరు ప్రయాణ దూరము ఒక్కొక్క వైపు 50 మైళ్లకు మించిన యెడలను మరియు, రైల్వే అధికారుల నుండి క్యాష్ రసీదున్నూ, తగుమైన అధికార్ల నుండి షె. కు./షె. తె. కులములకు చెందినట్లు సర్టిఫికేటున్నూ జతపర్చి దాఖలుచేసిన యెడల, III వ తరగతి సింగిల్ పాసింజర్ రైలుఛార్జీలు పొందుట కర్హులు కాగలరు. ప్రభుత్వోద్యోగులు పరిధైన మార్గమున తమ దరఖాస్తులను పంపుచూ, ఇంటర్వ్యూ సమయములో తమ యజమానినుండి పొందిన "విడాకోవణ సర్టిఫికేటు" దాఖలు సమర్పించవలెను.

దరఖాస్తులను, డైరెక్టర్, దక్షిణ మండలము, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్-28 వారికి 18-7-'64 తేదీకి చేరునట్లు పంపవలెను. దరఖాస్తులతో, అభ్యర్థి పుట్టినతేదీ, విద్యార్హతలు, సాంకేతిక విద్యార్హతలు, తోగల అనుభవము-వున్నయెడల-వగైరాల యొక్క సర్టిఫికేట్లు అటెస్టెడ్ కాపీలు జతపర్చి పంపవలెను. DA-25(55)/64.

సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టర్ వారిఅఫీసు, హైదరాబాద్ (దక్కన్)

ఈ క్రింద వివరించిన సామగ్రిని కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో 15-7-63 తేదీన, 1962 కస్టమ్స్ యాక్టు సెక్షన్ 110 ప్రకారము బొంబాయి - మద్రాస్ రైలుయొక్క 4920 నెంబరు III తరగతి స్లీపర్‌కోచ్‌లోని అప్పర్ బర్త్‌నుండి స్వాధీనము చేసికొనియున్నారని యిందు మూలముగా నోటీసు యివ్వడమైనది. ఈ సామగ్రి యొక్క స్వంతదారు యెవరైన ఉన్నయెడల వారు యీ నోటీసు ప్రచురించిన పది దినములలోగా కలెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్ సామాజిగూడ వారియెదుట తమ క్లయిమును దాఖలుచేసికొన గోరదమైనది. మరియు వీరికి 1947 ఫారిన్ ఎక్సుఛేంజి రెగులేషన్ 8, మరియు 23 ఎ. నిబంధనలున్నూ, కస్టమ్స్ యాక్టు III సెక్షన్ నిబంధనలను ఉల్లంఘించినట్లు సరకును దొంగరవాణా చేయుచున్నందున, కస్టమ్సు యాక్టు 112 సెక్షన్ ప్రకారము జరిమానా యేల విధింపరాదనియు, మరియు కస్టమ్స్ యాక్టు III వ సెక్షన్ ప్రకారము పై సరకు కేంద్రప్రభుత్వమునకు యేల స్వాధీనపర్చరాదనియు నంజలుషీ ఇచ్చుకొనగోరడమైనది. మరియు వారు తమ వాదమును బలపర్చుకొనుటకు అవసరమైన ఋజువు దాఖలాలుకూడా హాజరు పర్చవలెను. ఈ నోటీసునందు తెలుపబడిన కాలములోగా, ప్రభుత్వము తీసుకోదలచిన చర్యకు తగు సమాధానములు చూపకున్నచో, యీ వ్యవహారము ఎక్సు పార్టీగా తీర్మానించబడును.

సరకుల వివరము

ఒక్కొక్కటి 1000 గ్రాములు తూగు మొత్తం 5000 గ్రాములు (5 kg) తూకం, విదేశీ మార్కింగులుగల 5 బంగారు దిమ్మలు.

పి. ఆర్. కృష్ణన్
అసిస్టెంట్ కలెక్టర్ (టెక్నికల్)
DA-29 (87)/64

బెండరు నోటీసు

పరంగల్లులోని రీజినల్ యింజనీరింగ్ కాలేజి, కాకతీపేట హాస్టల్

యీ దిగువ తెల్పిన సామానులు ఒకటిగాని లేక పూర్తిగాగాని 1-8-64 నుండి 31-7-65 వరకు సరఫరా చేయుటకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు తేదీ 20-7-64 మధ్యాహ్నము 5 గంటలలోపుగా అందజేయవలయును. వివరములు పోస్టులు ఆఫీసునుండి తెలుసుకోవచ్చును.

(1) వంటచెరుకు (2) బొగ్గులు (3) పాలు (4) నెయ్యి (5) పప్పులు, మిర్చి, చింతపండు, పోపుసామానులు, వగైరా (6) మాంసము (7) కోడి మాంసము (8) చేపలు (9) కోడిగ్రుడ్లు (10) కూరగాయలు (11) దుంపకూరగాయలు, కొబ్బరికాయలు, వగైరా (12) ఇంగ్లీషు కూరగాయలు (13) కాఫీపొడి (14) బియ్యం.

టెండరు ఫారము షెడ్యూళ్ళు ఒక్కొక్కటి రు. 1-50 నయాపైసలు చెల్లించి హాస్టలు ఆఫీసునుండి 1-7-64 నుండి 20-7-64 లోగా తీసుకొనవచ్చును. టెండరు ఫారము పోస్టులో పంపవలయునిన పక్షాన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు తేదీ 20-7-64 మధ్యాహ్నము 5 గంటలలోపుగా అందజేయవలయును. వివరములు పోస్టులు ఆఫీసునుండి తెలుసుకోవచ్చును.

(1) వంటచెరుకు (2) బొగ్గులు (3) పాలు (4) నెయ్యి (5) పప్పులు, మిర్చి, చింతపండు, పోపుసామానులు, వగైరా (6) మాంసము (7) కోడి మాంసము (8) చేపలు (9) కోడిగ్రుడ్లు (10) కూరగాయలు (11) దుంపకూరగాయలు, కొబ్బరికాయలు, వగైరా (12) ఇంగ్లీషు కూరగాయలు (13) కాఫీపొడి (14) బియ్యం.

టెండరు ఫారము షెడ్యూళ్ళు ఒక్కొక్కటి రు. 1-50 నయాపైసలు చెల్లించి హాస్టలు ఆఫీసునుండి 1-7-64 నుండి 20-7-64 లోగా తీసుకొనవచ్చును. టెండరు ఫారము పోస్టులో పంపవలయునిన పక్షాన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు తేదీ 20-7-64 మధ్యాహ్నము 5 గంటలలోపుగా అందజేయవలయును. వివరములు పోస్టులు ఆఫీసునుండి తెలుసుకోవచ్చును.

వరంగల్
2-7-64 } ప్రిన్సిపాల్ & వార్డన్.

నెహ్రూ పేరిట విశ్వవిద్యాలయం
దేశీయాంగశాఖ సలహా సంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 6: స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ పేరుమీదుగా ఢిల్లీలో నొక కొత్త విశ్వవిద్యాలయం ఏర్పాటు ఆలోచించబడినది.

ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం చేసిన నొక ప్రతిపాదనను దేశీయాంగశాఖలో ఆ కేంద్రపాలిత ప్రాంతాని సంబంధించిన సలహాసంఘం ఆమోదించినది. నేడు జరిగిన ఈ సలహాసంఘం సమావేశానికి దేశీయాంగ మంత్రి శ్రీ జి. ఎల్. నందా అధ్యక్షత వహించారు.

సంఘం ఒక నిమిషంసేపు మౌనంగా నిల్చుని స్వర్గీయ ప్రధాన మంత్రికి జోహారు అర్పించింది.

నూతన విశ్వవిద్యాలయం మానవీయ శాస్త్రాలను, విజ్ఞాన శాస్త్రాన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని విశిష్టమైన పద్ధతిలో మేళవించి, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన స్వర్గీయ ప్రధానమంత్రికి సముచితమైన స్మారకచిహ్నం కాగలదని అంటున్నారు.

నోటీసు
యేలూరు సబార్డినేటు జడ్జి కోర్టులో

అసలు దావా నెం. 71/1963 లో
I. A 369/64

పిటీషనరు(వాది): నర్దినేడి నారాయణప్పారావు
రెస్పాండెంట్లు (ప్రతివాదులు): నర్దినేడి కృష్ణమూర్తి వగైరా.

యేలూరులోని శ్రీ రమామహల్ సినిమా థియేటరు అందులోని ఎలెక్ట్రిక్ ఫిట్టింగ్సు, ప్రొజెక్టర్లు, ఫర్నిచరు వగైరాలు ఒక సంవత్సరకాలము లీజు హక్కు యేలూరులో సబ్ కోర్టువారివల్ల కోర్టుదగ్గర రు 20-7-64 తేదీని వగలు 11 గంటలమంచి వేలం వేయబడును. సదరు వేలంలో పాడుకొనదలచినవారు కోర్టువారు నిర్ణయించిన యీ దిగువ షరతులకు లోబడే వద్దతిని పాడుకొనవలెను.

వేలం షరతులు:

(1) కోర్టువారు నిర్ణయించిన సర్కారు పాట రు. 20,000-00. (2) వేలంలో పాడుకొన్నవారు రెండులక్షల రూపాయలకు స్థిరాస్తి సెక్యూరిటీకోర్టువారికి తృప్తికరమగా యిచ్చవలెను. (3) లీజు మొత్తం యీనాటి నుండి ఒకేసారిగా ది 3-8-64 తేదీనిగాని అంతకుపూర్వముగాని కోర్టులో డిపాజిట్ చేయవలెను. (4) లీజు ది 19-8-64 తేదీతో ప్రారంభమగుటకుబడి ది 18-8-65 తేదీతోఅంతమగును. (5) లీజు దస్తావేజున్నూ సెక్యూరిటీబాండున్నూ కోర్టువారి పేర ది 3-8-64 తేదీని గాని అంతకుపూర్వమునాని వ్రాసి యివ్వబడవలెను. (6) లీజు షరతు అనంతరం రెస్పాండెంటు సినిమా థియేటరునున్నూ అందులోని అన్ని పరికరాలనున్నూ అర్హతగల సొంతు యిన్‌జినీరు గారివల్ల ప్రొజక్టరు న్నూయితర పరికరములు న్నూ మంచిస్థితిలోను పనిచేయు స్థితిలోను వున్నట్లు సర్టిఫికేటు పొంది అట్టి సర్టిఫికెట్టుతోసహా కోర్టువారికిగాని కోర్టువారువిచారికి వప్పగించమని వుత్తరువుయిస్తే వారికిగానివప్పగించవలెను. (7) వేలంపాటపాడదలచినవారు వేలం తేదీకి ఒక రోజు ముందుగా రు. 3000-00 ధరావతు క్రింద కోర్టులో డిపాజిట్ చేయవలెను. పాటలో నిర్వహించనివారు డిపాజిట్ చేసిన సొమ్ములు వారికి వేంతేదీ దరిమిలాను తిరిగి యిచ్చివేయబడును.

ఏలూరు
2-7-64 } బి. రాజగోపాలరావు,
పిటీషనరు తరపు అడ్వకేటు.

ప్రకటన

ఆంధ్రా మెడికల్ కాలేజి, విశాఖపట్నం, మరియు గుంటూరు మెడికల్ కాలేజి గుంటూరులలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ల కోర్సులోనికి ప్రవేశము: 1964-1965.

శానిటరీ యిన్‌స్పెక్టర్ల కోర్సుకు 1964-1965 ఎకడమిక్ సంవత్సరములో ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారములకు అభ్యర్థులు "ప్రిన్సిపాల్, ఆంధ్రా మెడికల్ కాలేజి, మహారాణీపేట P.O., విశాఖపట్నం-2 వారికి దరఖాస్తుతో రూ. 1/-మనియార్డరు చేసినగాని, లేక కాలేజి ఆఫీసు కౌంటరువద్ద నగదు రూపమున చెల్లించినగాని పొందవలెను. మనియార్డరు కూపనుపై అభ్యర్థియొక్క పూర్తి చిరునామా విడిగుఱక్షరములలో వ్రాయబడవలెను, మరియు "For Sanitary Inspector's Course" అని కూడ వ్రాయబడవలెను. పేరు మరియు చిరునామా వ్రాత అర్థమునానట్లుగా యున్నయెడల పురోయార్థర్లు తిరస్కరింపబడును. లేక తీసుకొనబడినను ఫారములు సరఫరా చేయబడజాలవు. దరఖాస్తు ఫారములకొరకై అభ్యర్థనలతో స్టాంపులు, పోస్టలు ఆర్డర్లు, లేదా ఏ విధమైన యితర ఫారములు జతపరుపబడినయెడల పరిశీలింపబడవు. ఎస్. ఎస్. ఎల్. సి., లేక దానికి సమానమగు పరీక్షను స్కాయిలు సగటున 40% మార్కులు పట్టియుండి, 1964 జూలై 1 వ తేదీనాటికి 16 సంలో కంటె హెచ్చుగాను, 23 సంవత్సరములకు తక్కువగను వయస్సు కలిగియున్న అభ్యర్థులు దరఖాస్తుచేయుటకు అర్హులు. యూనివర్శిటీ కోర్సులు చదువుటకు అర్హులగాని అభ్యర్థులు శానిటరీ కోర్సులకు పరిగణింపబడరు. అభ్యర్థులనుండి పూర్తిచేయబడిన దరఖాస్తులు "ప్రిన్సిపాల్, ఆంధ్రా మెడికల్ కాలేజి, విశాఖపట్నం" వారి కార్యాలయమున అందకొనుటకు ఆఖరు తేదీ 20-7-1964. తేదీ 20-7-64 తరువాత అందుకొనబడిన దరఖాస్తులు పరిగణింపబడవు. తపాలాశాఖ మూలముగా జరుగు ఆలస్యములు దరఖాస్తు ఆలస్యముగా అందుకొనబడుటకు కారణములుగా భావింపబడవు.

ప్రిన్సిపాల్, ఆంధ్రా మెడికల్ కాలేజి.
29-6-64 } మహారాణీపేట P.O.
విశాఖపట్టణము-2.

కావేరి స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్సు లిమిటెడ్,

రిజిస్టర్డ్ ఆఫీసు:
3 వ అంతస్తు, ఇండియన్ ఛేంబర్ బిల్డింగ్స్, ఎస్ప్లనేడ్, మద్రాసు-1.

పై కంపెనీ వాటాదారుల సదుపాయపు వార్షిక సర్వసభ్య సమావేశము ఇండియన్ ఛేంబర్ బిల్డింగ్స్, ఎస్ప్లనేడ్, మద్రాసు-1 నందున్న కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీసులో 1964 జూలై 31 వ తేదీ శుక్రవారము ఉదయము 11 గంటలకు సమావేశమగునని యిందువెంట నోటీసు యివ్వడమైనది. సదరు సమావేశములో జరుపవలసిన సాధారణమరియు ప్రత్యేక కార్యక్రమ వివరములున్ను, అందుకు సంబంధించిన వివరణల స్టేటుమెంటున్ను కల నోటీసు వాటాదార్లకు వారి రిజిస్టర్డు అడ్రసులకు పోస్టుద్వారా పంపబడును.

(బోర్డు ఉత్తర్వులతో)
మద్రాస్
15-6-64 } పి. సూర్యనారాయణ,
డైరెక్టర్.

షరా: (1) కంపెనీ వాటాల మార్పుదల పుస్తకములు, సభ్యుల రిజిస్టర్లు 1964 జూలై 20 తేదీనుండి 31 జూలై 1964 తేదీవరకు (రెండుదినములు కలిసి) మూసి యుంచబడును.

(2) సమావేశమునకు హాజరై ఓటుచేయు హక్కుగల ప్రతినిధ్యుడు, తనకు బదులుగా హాజరై ఓటు చేయుటకై ఒక ప్రాక్సీని పంపవచ్చును. అట్టి ప్రాక్సీ కంపెనీ వాటాదారుగానుండ నక్కరలేదు. ఇట్టి ప్రాక్సీల నియామకపు ఫారములు కనీసము సమావేశము జరుపనిశ్చయించిన వేళకు కనీసము 48 గంటలు ముందుగా చేరవలెను.

(3) డివిడెండ్లు ప్రకటించినయెడల కంపెనీ వార్షిక సమావేశము నాటికి కంపెనీ రిజిస్టర్లలో పేరుగల వాటాదార్లకు మాత్రము, 17-8-1964 తేదీన అంతకున్నన దివిడెండు చెల్లించే యేర్పాట్లు జరుగును.

(4) తమ అడ్రసులో మార్పులేదైన వున్నయెడల వెంటనే తెలుపవలసినదిగా వాటాదార్లను కోరడమైనది.

మద్రాస్ సరిక్రశమలమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ జులై 3 వ 'ఫుడ్‌లాండ్స్'లో హిందూస్థాన్ వాణిజ్యమండలి 78 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభించారు. మండలి అధ్యక్షులు శ్రీ భువల్కాసదస్యులకు స్వాగతము చెప్పారు.

క్రీడారంగం

లీడ్స్ టెస్ట్‌లో ఇంగ్లండుపై ఆస్ట్రేలియా విజయం

లీడ్స్, జూలై 6: నేడిక్కడ మూడవ టెస్ట్ క్రికెట్ పోటీలో ఆస్ట్రేలియా ఇంగ్లండును ఏడు వికెట్ల తేడాతో ఓడించింది.

మొదటి రెండు టెస్ట్ మ్యాచీలు "డ్రా" అయినవి.

5 రోజులు సాగవలసిన 3 వ టెస్ట్ మ్యాచి 4 రోజులలోనే పూర్తి అయినది.

స్కోరు సంగ్రహ స్వరూపమిది:

ఇంగ్లండు: మొదటి ఇన్నింగ్స్-268

ఆస్ట్రేలియా: మొదటి ఇన్నింగ్స్ - 389

ఇంగ్లండు: రెండవ ఇన్నింగ్స్-229
[ఎడ్రిచ్ 32, బారింగ్టన్ 85: మెక్లీన్ కార్సింగ్, సిబర్స్ తలా 3 వికెట్లు నష్టపరిచారు.

ఆస్ట్రేలియా: 2 వ ఇన్నింగ్స్ - 3 వికెట్లకు 111.
[సింప్సన్ 30, రెడ్‌పాత్-58 నాట్ ఔటేరు: ట్రూమన్ ఒక వికెట్, టిట్మస్ రెండు వికెట్లు నష్టపరిచారు.]

అమెరికా టెన్నిస్ పోటీలలో సీడింగ్స్
లాల్, మిశ్రాలకు స్థానాలు

ఇండియానా పోలిస్ (ఇండియానా) జూలై 6: ఇక్కడ జరిగే వెస్టర్న్ టెన్నిస్ టోర్నమెంటులో ఇద్దరు భారతీయ ఆటగాళ్లు సీడ్ చెయ్యబడినారు.

మొట్టమొదటి గణ్యస్థానం దక్షిణాఫ్రికా ఆటగాడు సెగాల్‌కు యిచ్చారు. మొన్నటి వింబుల్డన్ పోటీలో ఈయన క్వార్టర్ ఫైనల్‌కు వచ్చారు.

ప్రేమ్‌జీత్‌లాల్‌కు రెండవ స్థానం, హైదరాబాద్ ఆటగాడు ఎన్. పి. మిశ్రాకు మూడవస్థానం యివ్వబడినది.

మొత్తం 14 మంది ఈ పోటీలలో పాల్గొంటున్నారు.

భారత ఎథ్లెటిక్ జట్టు ప్రయాణం
జులై 21 వ తేదీన

న్యూఢిల్లీ, జులై 6: సత్రియ జర్మనీలో నర్వయనకై 14 మంది గభ్యులుగల భారత ఎథ్లెటిక్‌జట్టు జులై 21 వ తేదీన బయలు దేరి మన్నట్లు నే డిక్కడ వెల్లడయింది.

బ్యాంకు గుమస్తాల సంఘం కోర్కెలు

అలహాబాద్, జులై 6: అఖిల భారత బ్యాంకు గుమస్తాసంఘం తాలూకు కేంద్ర సంఘం ఇచ్చిన ఏ నూనే ళ్ళ దేశాయ్ అవార్డుతీర్పుని పెడింపక పక్షాన ప్రభుత్వాన్ని కోరింది.

జులై 30 తో ఈ అవార్డు జీవితం అంతం అయిపోయింది.

బ్యాంకులలో 3, 4 తరగతుల సిబ్బంది జీతాలను 20 శాతం పెంచాలని, నాలుగో తరగతి ప్రాంతాన్ని రద్దుచెయ్యాలనిగూడా ఈ కేంద్రసంఘం కోరింది.

త్రివేంద్రంలో ఈగల నిర్మూలన సప్తాహం

త్రివేంద్రం, జులై 5: ఈగల నిర్మూలన సప్తాహ ఉద్యమానికి నేడిక్కడ కార్పొరేషను కమిషనరు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సప్తాహాన్ని త్రివేంద్రం కార్పొరేషను, ఆరోగ్య సర్వీసుల శాఖ నిర్వహిస్తున్నాయి. త్రివేంద్రం ప్రాంతమైన చెంగల్‌చూళలోని భారతసేవా సమాజ కేంద్రం వద్ద ఈ ప్రారంభోత్సవం జరుపబడింది.

ఈ వారంరోజులపాటు స్వచ్ఛందసంస్థలవారు, కార్పొరేషనుపనివారు, ఇతర ఆరోగ్య సిబ్బందితో చేరి పట్టణంలోని కొన్ని నిర్మిత ప్రాంతాలలో నీధులను పరిశుభ్రం చేస్తారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలలో కరపత్రాలను పంచి పెడతారు. ఫిల్ములను ప్రదర్శిస్తారు.

త్రిచూరు జిల్లాలో జడివానలు
ఒక గ్రామంలో ఇద్దరిమృతి

త్రిచూర్, జులై 6: శనివారంనాడు వర్షం ఏకధాటిగా పడిన సందర్భంలో ఇక్కడ కనీసం 20 మైళ్ళదూరం లోపున్న మెయిరన్ గ్రామంలో ఒక ఇల్లు కూలిన కారణంచేత ఇద్దరు మరణించారు. ఒక స్త్రీగాయపడింది.

నాల్గురోజులుగా త్రిచూర్ జిల్లాలో వర్షాలుపడుతున్నా

సీరడీల భూమికి అదనపు శిస్తు మినహాయించరు

—రెవిన్యూమంత్రి ప్రకటన

హైదరాబాద్, జులై 6: అదనపుశిస్తు పట్టము సరతులు నుండి సీరడీల భూములను మినహాయించాలనే కోర్కెను మన్నించడానికి ప్రభుత్వానికి వీలుపడి లేదని నేడు శాసన సభలో రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు ఈ విషయాన్ని ప్రభుత్వమువారిదృష్టికి తెచ్చినప్పుడు ఒక ప్రకటనచేస్తూ రెవిన్యూమంత్రి ఇలా చెప్పారు:

"ప్రభుత్వ సీటినరుటనుండి సీటివంగిటి, సరళరావునీ సీరడీలకు వర్తింపబడింది. వారికి సంవత్సరానికి రు 36 లు నగదు ప్రతిఫలము లేదా ఈనాం నుంజారు చేయబడింది. ఈనాం భూమిపైన శిస్తు వారికి ఇచ్చే ప్రతిఫలము మొత్తమునకు పరిమితము చేయబడింది. దీని గాక సీరడీలకు వెలకు రు 9 లు ఇస్తారు. సీరడీల ఈనాంలను 1964 మేలో 'భాల్సా' గా మార్చలేదు. ఈనాం రద్దుబిల్లు వచ్చే వరకు తమ భూములను అదనపుశిస్తు విధింపు చట్టమునుండి మినహాయించగోరుతూ సరంగల్లు జిల్లా, వర్షంపేటలాంటి సీరడీలు విన్నవించుకున్నారు. రెవిన్యూబోర్డును సంప్రదించి ప్రభుత్వము ఈ విజ్ఞప్తిని జాగ్రత్తగా పరిశీలించారు. అదనపుశిస్తు చట్టములో ఏభూమిని, మినహాయించే అవకాశము లేదు. చట్టమునసరించి, తెలంగాణా ప్రాంతములో ఏచట్టముక్రిందనైనా వెల్లించవలసిన భూమిశిస్తును హెచ్చించవచ్చును. అదనపు శిస్తు చట్టముక్రింద సీరడీల ఈనాంభూములకు శిస్తు హెచ్చించవలసివచ్చింది. సాలీనా ప్రస్తే ప్రతిఫలము రు 36 లు పోను అదనపు మొత్తమును వసూలుచేయక తప్పదు. తెలంగాణాప్రాంతములో ఈనాంల రద్దుచేసేబిల్లు శాసనసభముందు వుంది. ఈ బిల్లుద్వారా సీరడీల ఈనాంలుకూడా రద్దుఅవుతాయి."

ధరల స్థిరీకరణకు తక్షణ చర్చలు

ఉద్యోగుల ప్రతినిధివర్గానికి బ్రహ్మానందరెడ్డి హామీ

[illegible] రాష్ట్ర ప్రభుత్వం చాలా ఆందోళన చెందుతున్నదని ఏదో ఒక చోట ధరలను స్థిరీకరించటం కోసం కొన్ని కఠిన చర్యలు అవసరం అమలుజరుపబడుతున్నాయన్నా యని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఉద్దేశించిన ఈ చర్యల ఫలితాలు ఈ నెలాఖరుకు చేతికి అందగలవన్నారు.

ఉద్యోగ సంఘాల ప్రతినిధులలో గూడిన ఒక రాయబార బృందానికి హామీ ఇస్తూ ముఖ్య మంత్రి ఈ సంగతి వెల్లడించినట్లు తెలియవచ్చింది.

పిబ్రవరి కోర్కెం దృష్ట్యా తాను చేయగలిగిన పనికి అగుడు మూడుపవారానికి చేయగలనని సూచించినట్లు తెలుస్తున్నది.

ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల సర్వీసుకు భద్రత కల్పించే విషయంపై ప్రభుత్వం ఆలోచిస్తున్నది

కిరుపు భత్యాన్ని ధరల సూచితో జోడించాలని, రు. 10 తాత్కాలిక సహాయంగా ఇవ్వాలని హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షుడుగాఒక వేతన సంఘాన్ని నియమించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

హైదరాబాద్ పొలిమేరల్లో మృగవిహార వనం

నెహ్రూపేర నామకరణం

హైదరాబాద్, జూలై 5: హైదరాబాద్ పొలిమేరల్లో 300 ఎకరాల సువిశాల ప్రదేశంలో రూపొందుతున్న మృగవిహార వనానికి ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేడు "నెహ్రూ మృగవిహార వనం"గా నామకరణం చేశారు.

15 వ వనమహోత్సవ సందర్భంలో ఏర్పాటుచేయబడినఉత్సవంలో ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు.

కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కూడా ఈ ఉత్సవానికి హాజరైనారు.

ఈ మృగవిహార వనం అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే రూ. 25 లక్షలు ఖర్చు పెట్టింది. మూడవ పణాళికలో మిగతా కాలానికి మరో రు. 15 లక్షలు కేటాయించబడ్డది. అభివృద్ధిగా అభివృద్ధి చెందినప్పుడు దేశంలోని అత్యుత్తమ మృగవిహార వనాల్లో ఒకటిగా రూపొందుతుంది.

ఈ సందర్భంలో శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శ్రీ బ్రహ్మానంద రెడ్డి నాయకత్వాన్ని ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ అనతి కాలంలోనే దేశంలోకెల్లా అత్యాత అభ్యుదయకరమైన రాష్ట్రంగాతయారుకాగలదని ఆశించవచ్చునన్నారు. శ్రీ సుబ్రహ్మణ్యం, ఆహార సమస్య జయప్రదంగా పరిష్కరించగలనే అశిస్తున్నానని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఏ బలరామిరెడ్డి, ఈ వనంలోకి ఒక ఇడ్డ మృగాన్ని విడవిపెట్టారు.

అటవీశాఖఉద్యోగి శ్రీ పి.ఎస్. రావు వనం గింధిన అనంతరం సహాయోద్యోగి శ్రీ పజహరుద్దీన్ అహ్మద్ వందన సమర్పణ చేశారు.

తరువాత వ్యాసరచన చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్యమంత్రి బహుమతులు పంచి పెట్టారు.

శాసనసభలో పన్ను బిల్లులలో మార్పులు

సభాపతి అధికారంపై మీమాంస

('ఆంధ్రపత్రిక ప్రతినిధి')

హైదరాబాద్, జులై 6: ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితి జిల్లాపరిషత్ సవరణబిల్లు సభవారి ఎదుట ప్రవేశపెట్టిన తరువాతబిల్లు ప్రవేశపెట్టినప్పుడు ఎప్పుడంటే మార్పులేనా ఉద్దేశాలు కారణాలలో చేయవచ్చునా అన్న మీమాంస ఇవాల శాసనసభలో ఈబిల్లు చర్చకు వచ్చినప్పుడు వచ్చింది. దాదాపు ఒక గంటసేపు చర్చ జరిగింది.

నిబంధనలు పరిశీలించకుండా తాము మార్పు చేయకు అనుమతి ఇచ్చామని, మార్పు విషయంలో నిబంధనలునూడా స్పష్టముగాలేవని, ఈసారి నిబంధనలు మార్చివస్తుగు సభాపతి మార్పు అనుమతించే అధికారము వున్నదా లేదా అన్నది స్పష్టంగా నిర్వచించుకోవచ్చునని సభాపతి అన్నారు.

ఒకసారి బిల్లు సభలోపెట్టి అనుమతి పొందాక అట్టి మార్పుచేసే అధికారము ఎవరికీలేదని సభవారిని సంప్రదించి చేయాలని ప్రయత్నములు తెన్నేటి, దేవాలల, పిల్లల మర్రి, అన్నవున్న ప్రభృతులు వాదించారు. ఈ బిల్లు పైచర్చ జరుగుతూవుండగా సభ రేపు ఉదయం 9 గంటలకు వాయిదాపడింది.

పత్రికారచన పరిశీలనగా మార్పు

శ్రీ బి. శివరావు నిరసన

హైదరాబాద్, జులై 6: కార్యవర్గము యొక్క నిరంకుశత్వాన్ని వెలుగులోకి తీసుకొనిరావడమే పత్రికల ప్రథమ కర్తవ్యమని ప్రఖ్యాత పత్రికారచయిత శ్రీ బి. శివరావు చేటు ఇక్కడ చెప్పారు. యథార్థముగు దాచకుండా స్వేచ్ఛగా విమర్శించవచ్చని అన్నారు.

ప్రెస్అకాడెమీ సమితి ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ స్వాతంత్ర్య పూర్వమంలో పత్రికలు ప్రముఖపాత్రను వహించి పరిశీలనగా మార్చేయత్నాలను తీవ్రంగా నిరసించారు.

చక్కెరకోటా కోతా

భద్రికి ఆంధ్రవిజ్ఞప్తి: సుబ్రహ్మణ్యం హామీ

హైదరాబాద్, జూలై 6: చక్కెర కేటాయింపులో నిధింపబడిన 5 శాతాంకెరలను భర్తీచేయాలన్నదే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవిజ్ఞప్తి పరిశీలనలో ఉన్నదని కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం పత్రికావిలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు. తన జనాభాకంటేతక్కువ జనాభా గల రాష్ట్రంలో పోల్చి చూచినప్పుడు ఆంధ్ర ప్రదేశ్‌కుకేటాయించిన కోటా తక్కువనని ఆంధ్ర ప్రదేశ్ ఫిర్యాదుచేసింది.

పంట భేదం పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టడంపై ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ దానికి పెద్ద సంస్థ అవసరమని దానిని గురించి ప్రభుత్వం ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని మంత్రి చెప్పారు. ఈ పథకాన్ని మొదట కొన్ని నిర్ణీత ప్రదేశాల్లోప్రయోగాత్మక ప్రాతిపదికపై యత్నించి మాడవచ్చునని తాను భావిస్తున్నానన్నారు.



గతంలో ఇటలీకా నాయకుడిగా పనిచేసిన జనరల్ బార్జ్ (గ్రివాస్ (చేతులు సాచిన వ్యక్తి), సైప్రస్ అధ్యక్షుడు ఆర్చిబిషప్ మెకారియోస్ జూన్ 28—వ తేదీన నికోషియా వీధులలో కారులో ఊరేగుతున్న దృశ్యం. అంతకుముందే గ్రివాస్ సైప్రియట్లు నుద్దేశించి ప్రసంగించారు.

త్వరలో ఢిల్లీలో చర్చలకు అయూబ్‌కు శాస్త్రి ఆహ్వానం

టి. టి. కె. ద్వారా లేఖ అందజేసే ఏర్పాటు: ఆగస్టు అంతంలోగా సమావేశం జరక్కపోవచ్చు

న్యూఢిల్లీ, జులై 6:

భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు వ్రాసిన లేఖను ఆయనకు లండన్‌లో అందజేయడానికై భారత ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి వెంటతీసుకొని వెళుతున్నట్లు తెలుస్తున్నది. పాక్ అధ్యక్షునితో న్యూఢిల్లీలో తాను త్వరలో సంప్రతింపులు జరపగలననే ఆశాభావాన్ని ఆ లేఖలో వ్యక్తం చేసినట్లుకూడా తెలియవచ్చింది.

భారత్ సందర్శించవలసిందని అయూబ్‌ను శ్రీ శాస్త్రి ఈసారికే అధికార పూర్వకంగా ఆహ్వానించి వున్నారు.

కామన్‌వెల్త్ ప్రధానమంత్రుల మహాసభలో భారత్ తరఫున పాల్గొనే నిమిత్తం శ్రీ కృష్ణమాచారి, శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడనుంచి లండన్‌కు ప్రయాణమైనారు.

శ్రీ అయూబ్‌ఖాన్‌నుంచి చేటి ఉదయం వచ్చిన లేఖకు సమాధానమే టి. టి. కె తీసుకొని వెళుతున్నారని అనుకొంటున్నారు.

అయూబ్‌ఖాన్ అంకారానుంచి శ్రీశాస్త్రికి పంపిన సందేశంలో ఆయన అరోగ్య స్థితి గురించి ప్రశ్నించారు. త్వరలోనే మిమ్మలను కలుసుకోనగలుగుతానని ఆశిస్తున్నాను అని పేర్కొన్నారు కూడా.

పాకిస్తాన్ హైకమిషనర్ అర్షాద్ హుసేన్ నేడు భారత విదేశాంగశాఖ కార్యాలయంలో అయూబ్ సందేశాన్ని అందజేశారు.

శ్రీ కృష్ణమాచారి శ్రీమతి ఇందిరాగాంధి గార్లకు నేడు పాలం విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలుయిచ్చారు. కాబినెట్ మంత్రులు, పార్లమెంటు సభ్యులు అధికారులు వీడ్కోలు యిచ్చారు.

తానూ, శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ అయూబ్‌ఖాన్‌తోను, శ్రీమతి బండారనాయకేతోను సంభాషణలు జరపగలమని, అయితే నిర్ణీతమైన కార్యక్రమమంటూ యింకా రూపొందలేదని శ్రీ కృష్ణమాచారి తెలియజేశారు.

"భారత ప్రధానినుంచి అయూబ్‌ఖాన్‌కు ఏదైనాలేఖ తీసుకొని వెళుతున్నారా" అని ప్రశ్నించగా పరిచయలేఖలు చాలా తీసుకొని వెళుతున్నానని టి. టి. కె. జవాబిచ్చారు.

కామన్‌వెల్త్ సమర్థంగా పనిచెయ్యగలదని మీరు అనుకొంటున్నారా? లేక దానిని రద్దు చెయ్యాలని భావిస్తున్నారా? అని టి. టి. కెను, ఇందిరాగాంధిని అడిగారు.

కామన్‌వెల్త్‌ను రద్దుచెయ్యవలసి వుంటే ప్రధానిమమ్మును లండన్‌కు పంపరుకదా! శ్రీమతి హోమా కామన్‌వెల్త్ వ్యవస్థానికి చాలా బలమిచ్చి వున్నారు. ప్రస్తుత ప్రతిపత్తి అందులో నమ్మకం వుంది" అని శ్రీ కృష్ణమాచారి జవాబిచ్చారు.

ప్రధానమంత్రుల మహాసభ ప్రధానోద్దేశం సంబంధాలను తాజాగా వుంచడమని శ్రీమతి ఇందిరాగాంధి జవాబిచ్చారు.

ప్రశ్న: శ్రీమతి బండారనాయకేను తదితరులను మీరు కలుసుకుంటారా?

ఇందిర: శ్రీ టి. టి. కృష్ణమాచారి అధికారప్రతినిధి. అన్ని అధికారవిషయాలనుఆయన చూచుకొంటారు.

ప్రశ్న: మీరిద్దరూ అధికారప్రతినిధులు కారా?

ఇందిర: ఒక్కనాయకులే వుండాలి.

ప్రశ్న: అర్థికవిషయాలపై మీరు చర్చిస్తారా?

కృష్ణమాచారి: మాకు అజెండా అంటూ ఒకటి వుంది. కామన్‌వెల్త్‌లో బహుపక్ష చర్చలు జరుగుతవి.

ప్రశ్న: శ్రీ చవన్ లండన్ వెళ్ళడంలేదు కాబట్టి మీరు రక్షణవిషయాలపై సంభాషణలు జరుపుతారా?

టి. టి. కె. ఇంతవరకు ఇదమిద్దమైన కార్యక్రమం రూపొందలేదు. ఉన్న అజెండాలో కామన్‌వెల్త్ కోర్కులేదు.

ఇంకొకప్రశ్నకు శ్రీ టి. టి. కృష్ణమాచారి సమాధానమిస్తూ ఇరదేశాలకు తాను వెళ్ళవలంలేదని పక్షం రోజులలో న్యూఢిల్లీలో మళ్ళీ చవన్ పనులు తాను చూసుకొంటూ వుంటానని చెల్లడించారు.

శ్రీమతి ఇందిరాగాంధి చవన్ శాఖకు సంబంధించినంతవరకు టెలివిజన్ బ్రాడ్‌కాస్టింగ్‌విధానమును పరిశీలిస్తారు.

శాస్త్రి—అయూబ్ చర్చలు ఆగస్టు మాసాంతంలోగా సాధ్యంకాకపోవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. అప్పటిగాని వారికి ముఖ్యంగా శ్రీ శాస్త్రికి తీరిక లభించదు.

రాష్ట్రస్థాయిలో, మంత్రుల స్థాయిలో ముందు చర్చలు జరిగితేకాని ఉమ్మడిగా అధినాయకుల సమావేశానికి అవకాశం వుండదని కొంటున్నారు.

శ్రీ టి. టి. కె, శ్రీమతి ఇందిరాగాంధి వెంట ప్రధాని ప్రయివేట్ కార్యదర్శి శ్రీ కె. రఘుకూడా వెడుతున్నారు.

శ్రీ సంజీవరెడ్డి, శ్రీ దాసప్ప మొదలైనవారు శ్రీ శాస్త్రిని నేడు దర్శించారు. ఆయన సరుపుష్టితో కూర్చుని చాలా పైళ్ళు పరిశీలన పూర్తిచేశారు.

ఐదురోజులనుంచి శ్రీ శాస్త్రికి జ్వరం రావడంలేదు.

శ్రీ శాస్త్రి యిప్పుడు మామూలుఆహారం తీసుకుంటున్నారు. పగలంతా అనేకమందితో ముచ్చటిస్తూనే వున్నారు.

బొంబాయికి రాక

కామన్‌వెల్త్ ప్రధానమంత్రుల సభకు వెడుతున్న భారత ప్రతినిధిబృందం బొంబాయి చేరింది.

శ్రీ అయూబ్‌ఖాన్‌కు శ్రీ శాస్త్రినుంచి ఆహ్వానపత్రికను శ్రీ కృష్ణమాచారి తీసుకొని వెడుతున్నట్లు ఒక బ్రిటిష్‌పత్రిక ప్రకటించిన వార్తను టి. టి. కె. బలపరచనూ లేదు, ఖండించనూలేదు.

శ్రీ అయూబ్‌ఖాన్‌తో సభలోకాక వేరొక చోట తాను సంభాషించగలనని ఒక ప్రశ్నకు శ్రీ కృష్ణమాచారి జవాబిచ్చారు.

అజెండా

శ్రీ కృష్ణమాచారి న్యూఢిల్లీలో విలేఖరులతో ముచ్చటించినప్పుడు లండన్ సభ విజెండాలో వేర్వేరుంశాల సమీక్షణంపంటి విషయాలు అనేకం వున్నవని, వాటిని తుదిరూపనికి తీసుకొనివలసి వుంటుందని చెప్పారు.

కామన్‌వెల్త్ సంబంధాలు ధృఢతరంగా లేకపోయినా కామన్‌వెల్త్ విచ్ఛిన్నంకాదనే దృక్పథమిప్రాయాన్ని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించారు.

10 పట్లు వడ్లు 60 ఇళ్లు దగ్ధం

వెంగంపల్లిలో అగ్ని ప్రమాదం

నెల్లూరు, జులై 7: ఆత్మకూరు తాలూకా వెంగంపల్లి గ్రామంలో గత శనివారం అగ్నిప్రమాదం సంభవించిన ఫలితంగా 60 ఇళ్ళు, 7 గడ్డివాములు, 10 పుట్ల వడ్లు, మూడు పశువులు, 150 కోళ్ళు దగ్ధమైపోయాయి. ఈ అగ్నిప్రమాదంలో పశ్చిమకాలిన బతికి ఆత్మకూరు ఆస్పత్రిలో చేర్చారు.

ఈ అగ్నిప్రమాదాన్ని గూర్చి వివరించే నిమిత్తము శ్రీ ఆనం సంజీవరెడ్డి (ఎం.ఎల్.ఏ) వెళ్ళారు. (స్వ. వి.)

ఆంధ్రనుండి నెయ్యి ఎగుమతి

హైదరాబాద్, జులై 6: వ్యవసాయ మంత్రి శ్రీ ఏ. బలరామిరెడ్డి నేడు శాసన సభలో నిరుడు రు 2.62 విలువగల 44,500 క్వింటాళ్ళు నెయ్యి ఎగుమతి అయినట్లు వెల్లడించారు.

జమ్మూ ప్రాంతాలపై పది రోజులుగా పాక్ కాల్పులు

ముగ్గురు భారత సైనికులకు గాయాలు

జమ్మూ, జులై 6: పాకిస్తాన్ సైన్యాలు జమ్మూలోని మేంధార్ ప్రాంతంలో జులై 4 రాత్రి నిష్కారణంగా జరిపిన కాల్పుల్లో ముగ్గురు భారత సైనికులు గాయపడ్డారని నేడిక్కడ అందిన ఒక అధికారవార్తనుబట్టి తెలియవచ్చింది.

ఈ భారత సైనికులు యుద్ధవిరమణ హద్దువద్ద మామూలుగా సహరాయిచ్చే సరిహద్దు గస్తీదళానికి చెందినవారని ఆ వార్త పేర్కొన్నది. పాకిస్తాన్ సైన్యాలు, జమ్మూలోని పూంచ్ నౌషేరా, మేంధార్, చాంబ్ ప్రాంతాల్లో గడ పదిరోజులుగా అడపాతడపా కాల్పులు సాగిస్తూనేవున్నారు. ఏవిధంగానైనా భారత సైన్యాలను కల్పించి రంగంలోకి లాగటమే వారి ఆశయమైనట్లు గనిపిస్తుంది. కాని భారత సైన్యాలు మాత్రం యింతవరకు ఎంతో సహనంతో వూరుకున్నాయి. ఆత్మరక్షణకు మాత్రం వీరు ఎదురు కాల్పులు జరిపారు.

ఈనాటికు ప్రాంతాల్లోని భారత సాయుధ సైన్యాలు పాకిస్తాన్ సైన్యాలు ప్రేరేపించి మూడు రోజుల్లోను 11 సార్లు కాల్పులు జరిపినట్లు యీ అధికారవార్త తెలిసింది.

పాకిస్తాన్ సైన్యాలు, యీ కాల్పుల్లో తేలిక మధ్యరకపు మరతుపాకులను ఉపయోగించాయి.

అయిదుగురు పాకిస్తానీల నిర్బంధం

జమ్మూ, జులై 6: భారత గస్తీదళాలు పూంచ్ ప్రాంతంలో భారత భూభాగంలో ప్రవేశించిన అయిదుగురు పాకిస్తానీలను నిర్బంధంలో ఉంచారు. వానిలో ఒకస్త్రీగూడా ఉంది.

ఈ పాకిస్తానీలను, గురువార సివిల్ పోలీసులకు అప్పగించటం జరిగిందని యిక్కడికి అందిన ఒకవార్తనుబట్టి తెలియ వచ్చింది.

ఉపమంత్రి జగన్నాథరావు

న్యూఢిల్లీ, జులై 6: న్యాయశాఖలో ఉపమంత్రిగావున్న శ్రీ జగన్నాథరావు, ఈ పనిలోపాటు సమాజ భద్రతాశాఖలో ఉప మంత్రిగానూడా తాత్కాలికంగా పనిచేస్తూ వుంటారు.

శ్రీ రంగాచార్య రామమోహనాయుడు వేద పాఠశాల, గుంటూరు-2. రాబోవు సంవత్సరమునుండి బుద్ధాయుర్వేదము మాత్రము ముందునుండుట్ట విద్యార్థులు సంస్కృతముతో S.S.L.C. యందు తత్తుల్యులు కానుయును. బుద్ధాయుర్వేదము చదివినవారికి ఇచ్చిన పట్టతో లతో ప్రాక్టీసు చేయుటకు వీలువచ్చునా ఇచ్చిన సర్టిఫికేటులయిన ధర్మమీటరు కూడ ఉపయోగించుటగాదు. అయుర్వేద ఆయుర్వేదము, ఇచ్చిన వైద్యము (మోడరన్ మెడిసిన్) కూడ ప్రాక్టీసు యుటకు అభిలాషించువారు వెంటనే రాయుటకు ఈ నెల 20వ తేదివరకు ప్రవేశార్థతకు పొడిగింపబడింది. ప్రిన్సిపాల్.

ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు

టెండరు నోటీసు

No. AA2/4659/64 Dt. 23-6-64

సప్లయ్‌సామాను ముందరగానుంటూనార్తు కాంట్రాక్టుకు పోవు రోడ్డుకు ప్రత్యేక మరమత్తులు చేయుటకు వీలువేసిన టెండరులు 15-7-64 తేది సాయి 4 గంటలవరకు శోరబడుచున్నవి. షెడ్యూల్సు, స్పెసిఫికేషనుల కొరకు వాటి ఖరీదు (రెండు రూ. 2/-)తో పాటు దరఖాస్తులను రిజిస్ట్రారు వారివద్ద నుండి పొందవచ్చును.

(ఎ. ఎస్. సీతారామయ్య)
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు. } అసిస్టెంటు రిజిస్ట్రార్. (అకౌంట్సు)



శ్రీ సుర్ల సత్యనారాయణ (ఎడమవైపు) నర్సీపట్నం పంచాయతి సమితి అధ్యక్షుడు. శ్రీ సి. హెచ్. పరహాలుదొర ఉపాధ్యక్షుడు.

బెల్జియన్ గవర్నమెంటు ఫెలోషిప్స్ 1964-65

ఎగ్రోనమీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, జాఅలజీ, బాటనీ, జియాలజీ, వెటరినరీసైన్స్, ఫార్మాక్యూటిక్స్, టెక్స్‌టైల్ యింజనీరింగు/టెక్నాలజీ, కెమికల్ యింజనీరింగు/టెక్నాలజీ, మెడిసిన్, సోషియాలజీ, ఎకనామిక్స్ మరియు పెడగాగీ లలో పోస్ట్‌గ్రాడుయేటు స్టడీ/రిసర్చికొరకు అయిదు ఫెలోషిప్సులకై భారత ప్రజలనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

కాలము: నవ్వెంబరు నెలలు. అయినను, స్టడీ లేక రిసెర్చి పథకమును పూర్తిచేయుటకొరకు మొత్తం 36 నెలవరకును నిస్తరింపబడుటకు అవకాశము గలదు.

విలువ: నెలకు 7,000 బెల్జియం ఫ్రాంకులు (సుమారు 666 రూపాయిలు) బెల్జియంలో ప్రయాణపు ఖర్చులను, ఉచిత భీమా మరియు ఫీజిస్ ముద్రణ కొరకు, పుస్తకములు కొనుటకు సంవత్సరమునకు 2,000 బెల్జియం ఫ్రాంకులు (సుమారు 195 రూపాయిలు) వరకు.

ప్రయాణము: తిరుగు ప్రయాణపు ఖర్చులు బెల్జియం ప్రభుత్వంచే చెల్లించబడును. బెల్జియమునకు ప్రయాణమగునప్పుడు ఖర్చు అభ్యర్థి/అతడి ఉద్యోగదికారులు లేక అతడి బాధ్యత స్వీకరించువారు భరించవలెను. పేదవారు మరియు యోగ్యత గల అభ్యర్థులకు ఉచిత ప్రయాణమును మంజూరుకు భారత ప్రభుత్వం పరిశీలించవచ్చును.

వయస్సు: 1964 సెప్టెంబరు 1 తేదీనాటికి 35 సంవత్సరాలు లోపు వుండవలెను.

కనీస విద్యార్హతలు:

(i) ఎగ్రోనమీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, జా అలజీ, బాటనీ, జియాలజీ, వెటరినరీ సైన్సు మరియు ఫార్మాక్యూటిక్సు లకు: తత్సంబంధమైన పాఠ్యవిషయములో, బేచలర్స్‌డిగ్రీ లేక మాస్టర్స్ డిగ్రీస్థాయిలో మొదటి తరగతిలో, మాస్టర్స్ డిగ్రీ కలిగియుండవలెను.

(ii) టెక్స్‌టైలు యింజనీరింగు/టెక్నాలజీ, కెమికల్ ఇంజనీరింగు టెక్నాలజీ మరియు మెడిసన్‌లకు: అయా పాఠ్య విషయములో మొదటి తరగతి బేచలర్స్ లేక దానికి సమానమగు అర్హతలు.

(iii) సోషియాలజీ, ఎకనామిక్సు మరియు పెడగాగీలకు: అయా పాఠ్య విషయములో రెండవ తరగతి మాస్టర్స్ డిగ్రీ.

అనుభవము: అవసరమగు డిగ్రీని పొందిన తరువాత ఆ శాఖలో రెండు సంవత్సరములు అనుభవము. పోస్టుగ్రాడుయేటు అర్హతలు కలిగియుండి ఫ్రెంచి భాషా పరిజ్ఞానము కలిగియున్న అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును.

దరఖాస్తులను ఆందుకొనుటకు అఖరు తేదీ 1964 ఆగస్టు 3. నిర్ణీతపారమునై చేరవలసినదినమున దాఖలుచేయబడిన అర్జీలన్నుకాపీలుకూడా అంగీకరింపబడును.

నిర్ణీత దరఖాస్తు పారములు, యితర వివరములకు స్వంత చిరునామా వ్రాయబడి స్టాంపులు అంటించని (23cm × 10cm) కవరు జతపర్చి ఈ ఎడ్రసుకు వ్రాయండి:

మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా,
కృష్ణ సి.ఎస్.వి., కర్జన్ రోడ్, 'ఏ' బ్లాక్, న్యూఢిల్లీ—1.

DA 64/152

కేమలిన్ ప్రైవేట్ లి. బొంబాయి-16 కలకత్తా-1.

వనమహోత్సవ వారోత్సవాలసందర్భంలో కేంద్ర ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, ఢిల్లీ మృగవిహారవనంలో ఒక మొక్కనునాటి నీరు పోస్తున్న దృశ్యం.

ఊహా చిత్రాలను తలతన్నేవి

సాన్ఫోరైజ్డ్ ఫాబ్రిక్స్: కోల్డ్ డ్రింక్, బ్లూ బర్డ్, ఎవర్ బ్రైట్, గుడ్ షైన్,
షర్టింగులు: స్టయిల్, డోబీ, చెక్స్, పైజామా.
దోవతులు: రాజా స్పెషల్, రాణి స్పెషల్, ప్లాటినమ్, కామరాజ్,
సూటింగ్‌లు: గబర్డిన్.
ప్రింట్స్: ప్రింటెడ్ లాన్‌లు, వాయిల్స్, పాప్లిన్స్, స్ట్రీన్ ప్రింట్ సారీస్,
వోవెన్ కలర్డ్ బుట్టాస్
2x2 వాయిల్స్ మరియు పువ్వులు అద్దిన * పెబిలైజ్డ్ మరియు ముడత పడకుండా వుండుటకు కొద్ది ఇత్తీక * పెబిలైజ్డ్ డబుల్ డెస్టెడ్

SANFORIZED
Aravind
అరవింద్ మిల్స్ లిమిటెడ్
*Licensed User. అహమ్మదాబాద్

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ జ్యేష్ఠ బు॥ చతుర్దశి బుధవారం

-1964 సం॥ జులై 8 బుధవారం బు॥ చతుర్దశి రా. 8-33; మృగశిర ఫ 1-29; పిట్టలు రా. 8-55 ల 10-20 కు.

బ॥ అమావాస్య జులై 9 గురువారం గు॥ అమావాస్య సా॥ 1; అర్ద్రా ప॥ 10-46; పిట్టలు రా. 9-28 ల 10-53 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరింపని
నరవర యప్రియము తన మనంబునగు దా
నొరుకు నది సేయకునికి
పరియుక్తము పరమధర్మ భావము కెల్లన్.
(మహాభారతము)

శాసనం అమలు

అమెరికాలో పౌరహక్కుల శాసనం అమలు జరుగుతున్న తీరుపై పూర్తి సమాచారం ఇంకా అందలేదు. అందినంతలో రెండు రాష్ట్రాలలో తప్ప మిగిలిన అన్నిచోట్ల పరిస్థితి బాగా అనుకూలంగానే వున్నట్లు తెలుస్తున్నది.

అలబామా, మిసిసిపి రాష్ట్రాలలో వాటిగవర్నర్లు తాము శాసనాన్ని ధిక్కరించగల మని, పోలీసులకు పిల్లి శాసనం అమలుజరుపమని స్పష్టంగా ప్రకటించారు.

దక్షిణ అమెరికాలో ఇంకా నిమే రాష్ట్రాల గవర్నర్లు ఇలు వంటి వైఖరియేనికి రానున్నారో తెలియదు. అయితే ఇప్పుడిక వ్యవహరించగల రాష్ట్రాలు అక్కడ లేవని లేవు; జార్జియా, మొదలైన రాష్ట్రాలు పూర్వమే జాతివివక్ష కార్యక్రమం వ్యవహారంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలుజరిపించడం ప్రభుత్వ పక్షాన్ని మరికొన్ని దక్షిణ రాష్ట్రాలు కూడా అలాబామా, మిసిసిపి పద్ధతిని అనుసరించగల అవకాశం ఏర్పడవచ్చు.

అమెరికాలో జాతి, వర్ణ వివక్షణను రద్దుచేసే వ్యవహారంలో ప్రభుత్వంకన్నా కూడా సుప్రీంకోర్టు, ఫెడరల్ కోర్టులు ముందుగా అభ్యుదయపథాన్ని దర్శించి తీర్పులు ఇచ్చివున్నందువల్ల ఇప్పుడు కొందరు గవర్నర్ల బెదిరింపులు నిరుపయోగం కాగలవని చేరుగా చెప్పవలసిన పనిలేదు. ఆ దేశంలో జాతి వివక్షణ వ్యతిరేక ఉద్యమం 1954 లో న్యాయమూర్తి వారెన్ ఇచ్చిన తీర్పుతో మారాకు మోత్తుకుంది; ఆ తీర్పుకు కారణంగానే ఇప్పుడు పౌరహక్కుల శాసనం వచ్చింది. కాబట్టి అమెరికా రాష్ట్రాలు ఈ వ్యవహారాన్ని న్యాయస్థానాలలో తేల్చుకోవచ్చునని సెట్టుకున్న ఆశలు తక్షణమే నెరవేరక శాసనం అమలు కొంత ఆలస్యం కావడానికి తప్ప మరొకటి కుదరదు.

అయినా అమెరికాలో ఇంకా పౌరహక్కులు కొందరిలో పదలక పోవడం ఆశ్చర్యమే, ప్రపంచంలోకెల్లా సర్వతోముఖమైన అభివృద్ధి సాధించిన ఆ దేశంలో ఇంకా బట్టి పాతభావాలుగల వ్యక్తులు, అధికారులు వున్నారంటే నిజంగా చిత్రమనిపిస్తుంది. పేనెబో గోల్డువాటర్ కొన్నివర్గాల జనంలో పొందుతున్న ఖ్యాతికి ఈ పాతభావాలు అక్కడి కొందరిని వదలక పోవడమే కారణం. దీన్ని బట్టి అభివృద్ధి సాధనమూ లంగాను, పొంకోకి అభ్యుదయంవల్లను రావలసిన భావవిప్లవం ఇంకా అమెరికాలో అశేష ప్రజానీకంలోకి బాగా వ్యాపించలేదని అర్థంచేసుకోవలసి వస్తున్నది.

భారత దేశంలో కూడా ఇటువంటి విచక్షణ లేకపోలేదు; అది ఇంకా పూర్తిగా పోలేదు. కాని గాంధీమహాత్ముని హరిజనోద్యమంవల్ల నచ్చిన భావ విప్లవం వంటిది అమెరికాలో అబ్రహాం లింకన్ సాగించిన అంతర్యుద్ధంవల్లగాని తత్పశ్చాత్ జాతివివక్షణను గూర్చు మాపడానికి జరిగిన కృషివల్లగాని రాలేదనే చెప్పవలసివుంది. ఇప్పుడు అమెరికా నీగ్రోలకు ఎటువంటి హక్కులు సమకూరుస్తున్నారో అని భారత దేశంలో విచక్షణకు గురి అవుతున్నవారికి ఎప్పుడో సమాజంగా సమకూర్చబడినాయి. అంతే గాక భారత దేశంలో అటువంటి సర్దాలవారికి శాసనసభలలో నేమి, పార్లమెంటులోనేమి, చివరకు మంత్రివర్గాలలోనేమి ఉన్నతి పదవులలోనేమి ప్రత్యేక ఏర్పాట్లు చేసి వాటిని ఆచరణలో పెట్టడం జరుగుతున్నది. ఈస్థితి అమెరికాలో పూర్తిగా ఏర్పడాలంటే ఇంకా కొంతకాలం పట్టవచ్చు. ఏమైనప్పటికీ అధ్యక్షుడు జాన్సన్ పంతకంతో మొన్న అమలులోకి వచ్చిన ప్రత్యేక శాసనం చరిత్రాత్మకమైనది; దాని పత్రిలితాలలోపం అక్కడి నీగ్రోలేగాక, సమస్త సభ్యతా ప్రపంచమూ ఎదురుచూస్తున్నది.

పెన్నానదిపై రెండవ రైల్వే వంతెన

శ్రీ హెచ్. డి. సింగ్‌చే ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, జులై 7: పెన్నానదిపై రెండవ రైల్వే వంతెనకు, అనగా జంట రైలు మార్గానికి నిన్న సాయంత్రం దక్షిణరైల్వే జనరల్ మేనేజరు శ్రీ హెచ్. డి. సింగ్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు కేంద్ర మాజీ మంత్రి డా. బి. గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

దాదాపు రు. 28.5 లక్షలు ఖర్చు చేసి నిర్మించిన ఈ రెండవ రైల్వే వంతెన పొడవు 2424 అడుగులు. నది గర్భం నుండి రైలు పట్టాల మేరకు వంతెన ఎత్తు 43 అడుగులు మొత్తంగా వరదలు వచ్చినప్పుడు పెన్నా నది లోతు 31 అడుగులు. ఈ వంతెన నిర్మాణము 1961 జూలైలో ప్రారంభించ బడింది. ఈ వంతెన నిర్మాణంలో గూడూరు — చుండూరు మధ్య జంట మార్గం (154.50 కి॥మీ॥) నిర్మాణం పూర్తయినట్లే.

పెన్నా నదిపై నిర్మించబడినట్లు రెండవ రైల్వే వంతెనపై గత సాయంత్రం నుండి రైళ్ళు రాక పోకలు ప్రారంభ మయ్యాయి.

డా॥ గోపాలరెడ్డి సూచనలు

సభాధ్యక్షుడు డా. బి. గోపాలరెడ్డి మాట్లాడుతూ, దక్షిణ రైల్వే అంతటా జంట రైలు మార్గాన్ని విస్తరించ జేయాలని సూచించారు. ప్రతిపాదనల మేరకు జాబితా పేట — గూడూరు మధ్య ప్రత్యేక రైలు మార్గాన్ని, రైలుకు వేసే నదిని రైల్వే అధికారులు చేట్టవలని డా. బి. గోపాలరెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంత ఇంకా ఎలా అన్నారు "కృష్ణ — గోదావరి నదులపై జంట రైలు మార్గాల వంతెన నిర్మాణము పూర్తయితే ఉత్తర హిందూ దేశం నుండి క్షిణదికి భారీ ఎత్తున ఆహార పదార్థాల రవాణా విరామంగా సాగుతుంది. దాని సరకు సరుకుల రవాణా లోలు ఏగైరా వాటి ద్వారా జరుగుతున్నది. గనుక అదనంగా గూడ్సు రైళ్ళను ప్రవేశ పెట్టాలి.

హైదరాబాదు ప్రయాణికులకు రైలులో తగినంత వసతి లేదు. సీటు దొరికించుకునేందుకు నెల్లూరు నుండి వెళ్ళే ప్రయాణికులు చాలా కష్టపడు తున్నారు. మద్రాసు — బెజవాడల మధ్య నెల్లూరు ముఖ్యమైన స్టేషను. గనుక హైదరాబాద్ వెళ్ళే ప్రయాణికులకు మరింతగా వసతి కల్పించాలని కోరుతున్నారు. యాత్రికుల రద్దీని తగ్గించే నిమిత్తము రేణిగుంటలు — తిరుపతి నాదురు గేజి రైలు మార్గాన్ని బ్రాడ్‌గేజి మార్గంగా మార్చాలి.

నెల్లూరు జిల్లాలో మధ్య ప్రాంతం గుండా పోయే మీటర్ రైలు మార్గం వేయబడుతుందని నా చిన్నతనంలో విన్నాను. అయితే ఆ సభకం ఏమైందో ఎవ్వరికీ తెలియదు. మీటర్ రైలు మార్గాలు వేయడం ద్వారా వెనుక బడిన ప్రాంతాలకు కూడా రైల్వే వసతులను కల్పించాలి."

సైన్యాధ్యక్షులు ఆనంద్ ఆనేరు (హైదరాబాద్) శ్రీ రామారావు మాట్లాడుతూ కృష్ణానదిపై జంట రైలు మార్గపు వంతెన నిర్మాణం జరిగి ఏడాదికి పూర్తవుతుందన్నారు.

దక్షిణ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ హెచ్. డి. సింగ్, ప్రధాన ఇంజనీరు శ్రీ దబ్ల్యు. పి. వారియర్ గార్లు పెన్నా నదిపై రెండవ రైల్వే వంతెన నిర్మాణపు పనిని వివరించారు. దక్షిణ రైల్వే చీఫ్ మెకానికల్ ఇంజనీరు శ్రీ బి. వి. రెడ్డి, చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు శ్రీ టి. ఎస్. దాస్ గార్లు కూడా ప్రసంగించారు.

చీఫ్ ఇంజనీరు శ్రీ ఎస్. రామమూర్తి, శ్రీ దబ్ల్యు. సి. లైటన్ హాల్స్ సీనియర్ ఇంజనీరు శ్రీ చోప్రా, డివిజనల్ ఇంజనీరు శ్రీ బి. జయ శేషారావు, శ్రీ కె. సూర్యనారాయణ, శ్రీ ఎస్. పి. సింగ్, శ్రీ ఎస్. ఎస్. జోషి, శ్రీ ఎ. వి. రెడ్డి, శ్రీ పి. డి. ఛాంబేజా గార్లు కూడా రైల్వే వంతెన ప్రారంభోత్సవ సభకు హాజరయ్యారు. విగ్నికాటన్ ఇంజనీరు శ్రీ పి. కె. శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

తటస్థ విధానమే మలవిధ్యేయం

స్వాతంత్ర్యోత్సవాలలో ప్రధాని డా॥ హేస్టింగ్స్‌బండా ప్రకటన

బ్లాంటైర్, జులై 7:

స్వతంత్ర రాజ్యంగా అవతరించిన మలవి ప్రధానమంత్రి డా॥ హేస్టింగ్స్‌బండాకు, ఎడింబరో ప్రభువు నిన్న రాజ్యాంగ చిహ్నాలను అప్పగించడంతో 78 సంవత్సరాల బ్రిటిష్ పరిపాలన అంతమొందింది.

బొగ్గు గనుల కార్మికులు

బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ ప్రతినిధిగా యీ స్వాతంత్ర్యోత్సవాలకు హాజరైన ఎడింబరో ప్రభువు ఈ సందర్భంలో ప్రసంగిస్తూ స్వతంత్ర్యం లభించిన మరో ప్రాంతం చేత, మాలవరాజ్యానికి సమీపాన్ న్యాసలాండ్—గల ప్రజలు, సమస్యలు అంతరించినట్లు భావించరాదని మంచి భవిష్యత్తు కొరకు దినాలకు యిది ప్రారంభమాత్రమేనని హెచ్చరించారు.

బ్రిటిష్‌రాణి ఆధ్వర్యంలో తమ చేతికాన్ని పర్యంగగలన్న ఆశభావాన్ని డా. బండా వ్యక్తంచేశారు.

ఈ ఉత్సవంలో జాతీయగీతాలాపన సమయంలో రాయల్ ఎయిర్ ఫోర్స్ కాన్‌బెర్రా బాంబర్ విమానాలు వందనసూచకంగా విన్యాసాలు చేశాయి.

డా. బండా సెంట్రల్ స్టేడియమ్‌కు రాకముందు హస్తప్రక్షాళనాలు మిన్నుముట్టాయి.

స్వాతంత్ర్యమనే ప్రారంభ సూచకంగా దేశంలంతటా రెండురోజులు సెలవు ప్రకటించబడ్డది.

నిన్నటర్తి 12 గంటలకు 'మలవి' కి-అర్థం జ్యోతులు—స్వాతంత్ర్యం చేకూరి నట్లుగా సంకేతం, సరుపు, ఆకుపచ్చపురంగులతో గూడిన జాతీయజండా, సెంట్రల్ స్టేడియం పైన ఎగురవేయబడ్డది.

న్యాసలాండ్ కడపటి బ్రిటిష్ గవర్నర్ సర్ గ్లిన్ జోన్స్, మలవి తొలిగవర్నర్ జనరల్‌గా ప్రమాణస్వీకారం చేశారు.

దర్యాప్తుకు విజ్ఞప్తి

ఇమ్ము, జులై 7: డా. శ్యామప్రసాద్‌సు ముఖర్జీపై దర్యాప్తు జరిపించవలసిందిగా జన సంఘం అధ్యక్షుడు శ్రీ దేవప్రసాద్‌ఘోష్ నిన్న ఇక్కడ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ అధ్యర్థించారు.

దయుటంలో యీ ఉత్సవాలు ప్రారంభమైనాయి.

రాజ్యాంగ పత్రాలను దిగువరాంధవానను సమర్పించే ముందు ఎడింబరో ప్రభువు రాణి ప్రత్యేక సందేశంతో తన ప్రసంగాన్ని ప్రారంభించారు.

డా. బండా, తన సమాధానంలో మలవి విధానాన్ని వివరిస్తూ యీ రుబడియాన్ని అర్థించేముందు స్వయం సమర్పణాన్ని తాము విశ్వసిస్తామని తెలిపారు.

అంతర్జాతీయ రంగాలలో ఏటిక పక్షాన్ని తాము బలపరచబోమని ప్రాచ్య పాశ్చాత్య వివాదాలలో తాము ఏటూ చేరకుండా వైఖరి ఉంటామని అయన చెప్పారు.

సూటిగాయిన, మార్పుకు అనుగుణమైన అభ్యుదయకరమైన అనుసరణ విధానాన్ని తాము అనుసరిస్తామన్నారు.

జనరల్ తిమ్మయ్య

నికోషియాకు ఆగమనం

నికోసియా, జులై 7: సైప్రస్ ఈ సమితిలోనాని జనరల్ తిమ్మయ్య నిన్న ఇక్కడకు చేరుకున్నారు. పదిరోజులలో అయన జనరల్ గ్యానునుండి బాధ్యతల్ని స్వీకరించ మన్నదని తెలుస్తున్నది.

విమానాశ్రయంలో అయనకు సైప్రస్ అంతరంగిక శాఖామంత్రి శ్రీ జాన్‌కిడ్నిస్, జనరల్ గ్యాని ప్రభృతులు స్వాగతంచ్చారు.

ఈ సందర్భంలో సి. ఎ. కా విలేకరులతో మాట్లాడుతూ సైప్రస్‌లో పరిస్థితి పరిమితులు అంటూలేనని, సైప్రస్‌లో శాంతి భద్రతలను పునరుద్ధరించడమే ఈ ముఖ్య కార్యక్రమంలని జనరల్ తిమ్మయ్య అన్నారు.

సమితి కార్యకర్తల్ని సైనిక సిబ్బందిలోనుండి జనరల్ రిజోకు జులై 13 వ తారీఖుకి వస్తారు. తిమ్మయ్య అయన జనరల్ తిమ్మయ్యతో మంతనాలు సాగిస్తారు.

జనరల్ తిమ్మయ్య వ్యక్తిగతంగా సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్‌ను, ఉపాధ్యక్షుడు కుచ్‌చాక్‌ను కలుసుకుంటారు.

లావోస్‌లో అగ్రరాజ్యాల ఆసక్తి: వాటి భూమిక

1962లో లావోస్ సమస్యపై జెనీవా సభ చేసుకున్న ఒప్పందాలు అగ్రరాజ్యాలు ఒక విధమైన రాతికి వర్తించట్టు సూచిస్తున్నాయి. ఈవిధంగా రాతికి రావటానికి ఒప్పుకున్న రాజ్యానికి ఒక్కొక్క కారణం ఉన్నది. లావోస్‌లో అమెరికా సైన్యాలుపనుంచి యుద్ధాన్ని సాగించటం సాధ్యం కాదని అమెరికా గుర్తించింది. లావోస్‌లో కమ్యూనిజాన్ని ప్రవేశ పెట్టడానికి హనోయి హనోయి ప్రయత్నం చేయడం ప్రమాదకరమని రష్యా భావించింది. అందువల్ల ఈ రాజ్యాలు ఈ విధమైన రాతికి సమ్మతించాయి. చైనీయులు రోజులు తమకు అనుకూలంగా ఉన్నట్లు భావించారు. అందువల్ల వాటి సమ్మతులకు సరే నన్నారు.

జెనీవా ఒప్పందాలు నిర్దుష్టమైనవికావు. అగ్రరాజ్యాలు ఏ లోపమనంతో అంగీకారం తెల్పాయో అంతమేరకు ఈ ఒప్పందాలు సామర్థ్యవంతంగానే పని చేస్తున్నాయి. ఈ ఒప్పందాలకు వాటిల్లిన పెద్ద ప్రమాదం ఏప్రిల్ 19 వ తేదీనాటి లావోస్ తిరుగుబాటు ఈ ఒప్పందాలు ఏ వ్యక్తి చుట్టూ నిర్మింపబడ్డాయో ఆ వ్యక్తిని—ప్రిన్స్ సౌవన్నపౌమా కూర్చోయటానికి, ఒప్పందాలను సమాంతరంగా వెళ్ళగించటానికి లావోస్ తిరుగుబాటు ఉద్దేశించబడింది.

ఈ తిరుగుబాటును ఖండించటంలో అగ్రరాజ్యాలన్నీ ఏకీభవించాయంటే అందుకు కారణం లావోస్ రణరంగ పరిస్థితి సంఘర్షణలోకి దాగివేయకుండా విరోధించాలని అర్థత పడటమే. ఈ ఉమ్మడి అభిప్రాయం నెరవేరగానే ఈ రాజ్యాలు తమ ఒక దారిని పట్టాయి. అమెరికా జాలవలకు లావోస్ మితవాదుల పక్షాన ఉన్నది. పథెట్‌లావోస్ తన పలుకుబడి క్షీణిస్తున్న విషయాన్ని బైటపెట్టే గట్టి కర్య ఏదీ అనుకు కాకుండా అడ్డగించటంలో రష్యాకు ఎక్కువ ఆసక్తి ఉండవచ్చును. చైనీయులు తాపత్రయం పథెట్‌లావోపై తమ అజ్ఞాయికీని పటిష్టం చేసుకోవటం, పథెట్‌లావో సాధ్యమైనంత ఎక్కువ ప్రాంతాన్ని తన లదీనంలోకి తెచ్చుకునేట్లు చూడటం.

మితవాదవర్గం తటస్థవర్గాలు విలీనం కావటం, సౌవన్న పౌమా అధ్యక్షులుగా మిత నాదవర్గం పథెట్ పొలు మొగ్గవలసి రావటం రష్యాను సంతృప్తిపర్చే విధంగా పడవేశాయి. పథెట్‌లావో ఆధిపత్యం చేసుకుంటుందేమో అన్న భయం చేత రష్యా తాను ఆశించేటంత ఉదారవంతమైన పోత్రను ధరించలేక పోతున్నది. చైనాతోనున్న తగాదా కూడా రష్యాను మరింత జాగ్రత్తగా ఉండగలిగే అంశ అయినట్లుగానే కనిపిస్తుంది. ఈ సంఘం లావోస్‌లో ఉంటుంది. దీని మీద చాలావరకు ఈ అంశం ఆధారపడి ఉన్నది. ఈ సంఘంలో సైతం కొన్నిరాజ్యాలు ఉన్నాయి. అందులో రాజ్యాలు (భారత్, పోలండ్, కెనడా, పోలండ్). ఈ సంఘ మూడవ సమావేశం వారాలు జరిగింది. ఈ ప్రతిపాదనను రష్యా సమర్థించింది. 14 రాజ్యాల సమావేశం జెనీవాలో జరగబోతున్నదని జెనీవ ప్రతిపాదన అమలుజరుగుతున్నది. ఇప్పుడు అయిదు రాజ్యాలు (భారత్, పోలండ్, కెనడా, పోలండ్). ఈ సమావేశం సమావేశం వారాలు జరిగింది. ఈ ప్రతిపాదనను రష్యా సమర్థించింది. 14 రాజ్యాల సమావేశం జెనీవాలో జరగబోతున్నదని జెనీవ ప్రతిపాదన అమలుజరుగుతున్నది. ప్రిన్స్ సౌవన్న పౌమా సంఘానికి అధ్యక్షుడు. ఇప్పుడు ప్రిన్స్ అంతంగా ప్రధానమంత్రి అయినట్లు భావించారు. అయితే ఆయన ఇప్పుడు ఏ పదవీ లేకుండా ఉన్నారు.

శాసనసభలో ప్రశ్నోత్తరాలు :

అదనపు శిస్తు సత్యాగ్రహం: ప్రభుత్వ ప్రకటనలు

ఖర్చు వివరాలు: శ్రీ గురుమూర్తి వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 6: రాష్ట్రప్రభుత్వ ప్రవారశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు సమాధానంగా యివ్వాళ శాసనసభలో అదనపు భూమిశిస్తు సత్యాగ్రహ సందర్భాన 'యథార్థం ఇది' అని పత్రికలకు ప్రభుత్వం యిచ్చిన ప్రకటనల వ్యయం శాంతిభద్రతగా ఉన్నదన్నారు.

హిందూ:—రు 2500 లు. మెయిల్ రు 150, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రు 2000 ఆంధ్రప్రభ: రు 1820, న్యూస్ క్రానికల్: రు 640, రెయిలీ న్యూస్: రు 80, ఆంధ్రపత్రిక: రు 990, ఆంధ్రజ్యోతి రు 780, గొల్కొండ: రు 596, ఆంధ్రజనత రు 596, ఆంధ్రభూమి రు 92, రాజమండ్రి సమాచార్ రు 105, మొత్తం కలిపి రు 12,155 లు.

శ్రీ వావిలాల: ఈ మొత్తం వెల్లించడానికి అదనపు పన్ను వేసినారా?

మంత్రి: అదనంగా వెయ్యలేదండి.

శ్రీ తెన్నేటి: మీ యథార్థం అన్నారు. మీ యథార్థాలు అవునో, కాదో ఎవరైనా వ్రాశారా? తప్పులు ఉన్నాయి. అజ్ఞాయిత్యమా? లేదా?

మంత్రి: జాగ్రత్తగానే చూసి వేశారు. తప్పులుంటే ఉంటే మా దృష్టికి తెస్తే పరిశీలిస్తాం.

శ్రీ పిల్లలమర్రి: విశాలాంధ్రపేరు బాలికలో లేదేమి?

మంత్రి: పంపాము. వారు వెయ్యలేదు.

ప్రశ్న: ఏమి కారణం?

సమాధానం: తెలియదు. వారికే తెలియాలి.

ప్ర: తర్వాత ప్రకటనలు యివ్వడం ఆపేశారా?

మ: విచారిస్తాం.

శ్రీ బి. వి. నుబ్బారెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.

ఆడవుల బకాయిలు

అడవులనుంచి రావలసిన బకాయిలు ఈ మధ్యనే మొదలుకు రు 54 లక్షల 26 వేలు

జెడ్ శ్రీ వి. వెంకటేశ్వరరావు ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

(ప్రభుత్వ స్టేషన్ ఆర్డర్లువల్ల రు 14 లక్షలు, కోర్టు స్టేవల్ల రు 5 లక్షలు రావలసి ఉన్నదని ఆయన అన్నారు. ఉప ప్రశ్నలకు సమాధానం యిస్తూ, ఈ నిల్వలు 50 సం॥ల నుంచి వస్తున్నవని, క్రమంగా వసూలు చెయ్యబడుతాయని చెప్పారు.

విశాఖకు విమానాలు

ఇండియన్ ఏయిర్ లైన్సు కార్పొరేషను హైదరాబాదు—విశాఖ మధ్య నడిపిన విమానాలవల్ల నష్టం రూ॥ 1961—62 లో రు 2,62,143.91 లు 1962—63 లో రు 2,04 471 లు యివ్వబడినదని, ఈ ఎడాది శెలవులు కాలేదని పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి శ్రీ వి. సర్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 1963—64 లెక్కలు రాలేదని అందులో నష్టం లేకపోవచ్చునని ఆయన అన్నారు. శాసనసభ్యుల సౌకర్యం నిమిత్తం వారానికి మూడురోజుల సర్వీసుపెడతారా అని శ్రీ విశ్వనాథంగారు ప్రశ్నించగా, ఇప్పుడు వీలుపడదని మంత్రి అన్నారు.

విద్యుచ్ఛక్తి బకాయిలు

1956 నవంబరునుంచి 1958 జనవరి 1 వ తేదీవరకు సనత్‌నగర్, గరీబ్ నగర్‌లకు విద్యుచ్ఛక్తి బకాయిలు రు 1 లక్ష 53 వేలు ఉన్నదనీ, 58 లో మీటర్లు పెట్టారనీ శ్రీ ఏ. రామచంద్రారెడ్డికి శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. కర్నూలునుంచి ఆంధ్ర ఉద్యోగులు వచ్చినందువలన ఆ సందర్భంలో ఇది జరిగిందనీ, ఎవరు ఎంత వాడారో తెలియనందువలన ఆ బకాయిల వసూలు వీలు ఉన్నదో, లేదో సందేహంగా ఉన్నదని మంత్రి చెప్పారు. బిల్లులు తయారుచెయ్యడానికి పరుసామాలు విచారిస్తున్నారనీ, ఏడుగ్రామాలకు పథకాలు వివిధదశలలో ఉన్నవనీ పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ సుబ్బారెడ్డి శ్రీ కె. రంగదాసుకు సమాధానం యిచ్చారు.

కారంచేడు క్రయ విక్రయ సంఘం

సహకారమంత్రి శ్రీ తోట రామస్వామి కారంచేడు క్రయ, విక్రయసంఘం 1955లో రద్దుచేశారనీ, షేరుధనం సభ్యులకు అందచేయలేదని శ్రీ కె. ఎల్. ఎన్. పాలరికి సమాధానంగా చెప్పారు.

శ్రీ వావిలాలకు సమాధానం ఇస్తూ క్రమంగా అవి యివ్వబడుతున్నాయని అన్నారు.

స్పీకరు: ఇప్పటికి తొమ్మిదేళ్లు అయినవి. (నవ్వు), మరో ఆరుమాసాలలోపల తిరిగి యిచ్చేట్లు చూడండి.

రు 58 వేలు పేర్కొనబడినవనీ, 51 వేలు ఇప్పటికి వసూలైనదని మంత్రి శ్రీ విశ్వేశ్వరరావుకు సమాధానం చెప్పారు.

సోమశిల ప్రాజెక్టు

సోమశిల ప్రాజెక్టుకు రు 17 కోట్లు అవుతుందని అంచనావేశారని, అంచనాలు, పథకాలు తయారుఅవుతున్నాయనీ, నాలుగో ప్రణాళికలో ఇది చేపడుతుందని శ్రీ నుబ్బారెడ్డి శ్రీ వావిలాలకు సమాధానం యిచ్చారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు

నాగార్జునసాగర్ కాల్వల నిమిత్తం రు 16 కోట్లు అదనంగా యివ్వవలసి కేంద్రాన్ని అడిగామని, వారి సమాధానం వీలుపడుతున్నదనీ శ్రీ నుబ్బారెడ్డి శ్రీ ఏ. సర్వేశ్వరరావు, శ్రీ గున్నయ్యగార్లు ప్రశ్నకు బదులుగా చెప్పారు.

హోం గార్డులు

1963 లో యాభై కంపెనీలు హోం గార్డు యూనిట్లు స్థాపించబడినవనీ, అందులో 4719 మంది చేరారని హోం మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ శ్రీ పి. జి. నరసింహారావు రాజుకు బదులుగా చెప్పారు. అరువేలు శిక్షణ, మూడువేలు విశేష శిక్షణ, వారి కిటికిర శిక్షణ వారికి యివ్వబడుతున్నదన్నారు.

కంపెనీ ఉద్యోగులకు తాత్కాలిక రక్షణ

రాష్ట్రపతి ఆర్డినెన్సు జారీ

న్యూఢిల్లీ, జూలై 5: 1956 కంపెనీల చట్టం క్రింద ఒక కంపెనీ వ్యవహారాలు దర్యాప్తు చేయబడుతున్నప్పుడు ఆ కంపెనీ ఉద్యోగులకు 'తాత్కాలిక రక్షణ' యిస్తే ఆర్డినెన్సును రాష్ట్రపతి జారీచేశారు.

ఈ ఆర్డినెన్సుపేరు కంపెనీల (సవరణ) ఆర్డినెన్సు, 1964.

ఈ ఆర్డినెన్సుప్రకారం ఒక కంపెనీ, ఒక బృందంలేక ఒక వ్యక్తి తాలూకు వ్యవహారాలు దర్యాప్తులో ఉన్నప్పుడు, వారు తమ ఉద్యోగాన్ని బర్తరఫుచేయటం, తొలగించటం, హాజరాతగ్గించటం ముప్పగు చర్యలద్వారా శిక్షించబడుతున్నప్పుడు వారు తామా ఉద్యోగిపై తీసుకోబడిన చర్యను వ్రాతపూర్వకంగా ముందుగా కంపెనీ లా బోర్డుకు పోస్టుద్వారా పంపాలి.

ఆ విధంగా ఉత్తరం పంపిన 30 రోజుల లోగా బోర్డువద్దనుండి ఎటువంటి ఆక్షేపణ అందకపోయినప్పుడు, అది 30 రోజులలోగా (ట్రిబ్యూనల్‌కు అప్పీలు చేసుకోవచ్చును. (ట్రిబ్యూనల్ నిర్ణయం బరాబరైనది. దానికి ఉభయపక్షాలు కట్టుబడి ఉండాలి.

ఆర్డినెన్సు వెనువెంటనే అమలులోకి వచ్చింది.

హిందీ అభివృద్ధి వ్యాప్తికి సలహా సంఘం

న్యూఢిల్లీ, జూలై 5. హిందీభాషాభివృద్ధి, ప్రచారం, క్రమంగా కేంద్ర అధికార అవసరాలకు దాని వాడకం, ముప్పగు విషయాలపై సలహా ఇచ్చేందుకు భారత ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది. దేశీయాంగ మంత్రి శ్రీ నందా దీనికి అధ్యక్షత వహిస్తారు. విద్యామంత్రి, న్యాయశాఖామంత్రి దీనికి ఉపాధ్యక్షులు. ఇందులో 43 గురుసభ్యులుంటారు. వేరే ఒక "కార్యకారిణి" లేదా వర్కింగ్ గ్రూప్‌కూడా ఏర్పాటు చేస్తారు. ఇందులో 20 మంది ఉంటారు. శ్రీ నందా దీనికి అధ్యక్షులు. శ్రీ సిద్ధేశ్వర ప్రసాద్ కన్వీనరు.

సంఘం సభ్యులు 43 గురిలో శ్రీయుతులు సూటూరు సత్యనారాయణ, సేట్‌గోవిందదాసు డి. శ్రీనివాసఅయ్యంగారు, గోపాల్‌చందర్‌సింగ్, ఆర్.ఆర్. దివాకర్, పె. టి.ఎస్. ముఖర్జీ, ఎం.పి. ఆదికేశవులు నాయుడు, శ్రీ నుబ్బారెడ్డి శ్రీ వావిలాలు సమాధానం యిచ్చారు.

కాంగోను వదిలిపెట్టిపోతున్న చివరి సమితి సైనికుడు మేజర్ జనరల్ లగూయిబరోస్సీ విమానం ఎక్కుతున్న దృశ్యం. అయన తాను చేతికర్రగా, గడ్డికూరిన 'మొసలిపిల్ల' బొమ్మను ఉపయోగించేవారు. ఆ కర్రను అయన ప్రదర్శించడం ఇందులో చూడవచ్చు. —యు. పి. ఐ.]

అధికారభాషగా తెనుగు: తగు సన్నాహాలు అవసరం

న్యాయశాఖమంత్రి వివరణ: ఇంగ్లీషు కొనసాగించే బిల్లుకు శాసనసభ ఆమోదం

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 6: ఆంగ్లభాషను అధికార భాషగా కొనసాగించే బిల్లుకు యివ్వాళ ఆంధ్రప్రదేశ్ శాసనసభవారు తమ ఆమోదాన్ని తెల్పారు. న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈబిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఈ బిల్లుపై పదిమంది సభ్యులు మాట్లాడారని, వారి ప్రసంగాలకు, బిల్లుకు సంబంధం అంతగా లేదని అన్నారు.

ఆంగ్లభాష కూడదని వావిలాల వారుగూడా అనలేదని, తెనుగు భాషాభిమానం ఎవరికీ తక్కువలేదని, ఈ బిల్లుగనుక సభవారుఆమోదించకపోతే 1965 తర్వాత హిందీలోనే కార్యక్రమం జరుపవలసి ఉంటుందని అన్నారు. 345 రాజ్యాంగ నిబంధన ప్రకారం తెనుగు అధికార భాషలని చెప్పకుంటే ఈ ఇబ్బంది ఉన్నదని, తెనుగు తోపాటు కొంతకాలం ఆంగ్లం ఉండాలని సదనం అనుకునేటప్పుడు తెనుగే అధికారభాష అంటే అది సాధ్యపడదని, తెనుగే ఉండాలని అంతా అప్పకుంటారని, అది ఏప్పుడు ఎట్లాగ అనేదే ప్రశ్నఅని అన్నారు. తెనుగును అధికారభాషగ చేసేముందు కొన్ని సన్నాహాలు అవసరమని, ఆ సమయం త్వరలో నమీపిస్తుందని సూచించారు:

అయితే మరి యిప్పుడు ఈబిల్లు ఎందుకు అని శ్రీ వందేమాతరం రామచంద్రరావు అడిగారు.

న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మాట్లాడుతూ సెప్టెంబరులో తెనుగును అధికారభాషగా ప్రకటిస్తామని అనుకున్నా ఆంగ్లభాష బొత్తిగా లేకుండా చేయగలమా అని అడిగారు. అందువల్ల ఇంగ్లీషు కొంతకాలం ఉండాలని అన్నారు. తెనుగును అధికారభాషగా చేయడానికి జరుగుతున్న సన్నాహాలను మంత్రి ఏకరువు పెడుతూ ఇందు నిమిత్తం ఒక ప్రత్యేకాధికారిని వేసి అతని సూచన ప్రకారం తెనుగులోనే పరిపాలన జరగాలని ఉత్తర్వు జరిగినదని తెలియజేశారు. పూర్వ సభాపతి చూపిన శ్రద్ధవల్ల వ్యవహార పదకోశాన్ని ఒకటి ప్రకటించబడి మరికొన్ని పదాలకు అనుబంధక ప్రకటించ నిశ్చయించామని, ఆపద కోశాధికారి బ్లాకు ఆఫీసర్లకు కూడా పంపామని అందులో పారిభాషిక పదాలు అన్నికాలాలకు చేరందున అయా శాఖాధిపతులు సూచనకు అడిగామని మంత్రి తెల్పారు.

తెనుగు ముద్రణాలేఖిని ప్రమాణం చేస్తున్నందుకు జరుగుతున్న కృషిని మంత్రి సమీక్షించి నాలుగు మాసాలే ఆపని పూర్తికాగలదని చెప్పారు. అదే విధంగా తెనుగు సంక్షిప్త టిప్పణాలను గుణంగావృద్ధిచేయ విద్యాశాఖ సాంకేతికదైర్శకులకు తెలుపబడిందని, తెనుగుభాష విస్తృతి గలదని ఇరభాషలతో పోల్చినప్పుడు మనం కొన్నిటిలో వెనుకబడి ఉంటే మిగిలినవారు మరికొన్నిటిలో వెనుకబడి ఉన్నారని చెప్పారు. బిల్లా అధికార నిబంధనావళులు అనువదింపబడుతున్నవని, తెనుగురానివారికి తెనుగుబోధ పరీక్షలు గూడా జరుగుతున్నవని చెప్పారు. ఈ విషయంలో కొంతజాప్యం జరుగుతున్నదిగాని అది జరగక తప్పదని ఇదివరకు జరిగినంత ఇకముందు జరుగదని హామీ యిచ్చారు. తెనుగు అధికారభాష చేస్తామనే ముందు తలెత్తుతుకలు కలుగవచ్చే సమస్యలు కలుగాలని, నూటికి నూరుపాళ్లు సన్నాహాలు చేశాక ఈ పని జరుగాలని తాము అనుకున్నా, హెచ్చు సన్నాహాలు జరిగాయని తృప్తిపడిగాక ఆ పని చేయవలసిఉంటుందని అన్నారు.

శ్రీ వావిలాల ప్రభుత్వం తెనుగులో పరిపాలన జరగాలని యిచ్చిన ఉత్తర్వులు ఎంతవరకు అమలు జరిగాయో చెప్పగలరా అని అడుగగా మంత్రి ఆవి అమలు జరుగుతున్నాయని చెప్పలేమని, అయాప్రాంతాల్లో చేస్తేరు స్థానాలలో అంతరాల్లో ఆవి అమలు జరుగుతూ ఉండిఉంటాయని అన్నారు.

1953లో ఆంధ్రరాష్ట్రంఏర్పడ్డాక ఇంతవరకు తెనుగును అధికారభాషగా ప్రభుత్వం చేయలేకపోయినందుకు శ్రీ వావిలాల విచారాన్ని వెల్లడించారు. పేసిన ప్రత్యేకాధికారిని తీసివేశారని, అనలు ప్రభుత్వం యిచ్చిన ఉత్తర్వులు అమలు జరుగుతున్నాయా లేదా అని కనుక్కుచేవాడేలేదని తమ పూర్తో ఈ ఉత్తర్వు అమలు జరగడంలేదని అన్నారు.

శ్రీపిల్లలమర్రి వెంకటేశ్వర్లు స్వరాజ్యం వచ్చి పదిహేను ఏండ్లు అయినా తెనుగుమన అధికారభాషగా ప్రకటించడ పోవడం శోచనీయమని ఉన్నత పాఠశాలల్లోనేగాక కళాశాలల్లో గూడా తెనుగులో బోధన జరగాలని, తెనుగును అధికారభాషగా చేసే సన్నాహాలు సత్వరక ముంచాలని అన్నారు. వచ్చే సమావేశాలలోన తెనుగును అధికారభాషగా చేసేబిల్లును తెస్తారా అని అడుగగా మంత్రి అట్టహామీ యివ్వలేనని సాధ్యమైనంత త్వరలో తేగలమని అన్నారు.

దీనిని ప్రశ్నోత్తరాల సమయంగా మార్చకుండని సభాపతి సూచించారు.

ఈబిల్లు లేనందువల్ల వచ్చేక్కు ఏమని, ఇంగ్లీషు లేదా హిందీ లేదా ఆయారాష్ట్రాల భాషలు అని వున్నదిగదా అని శ్రీ తెన్నేటి విశ్వనాథం అడిగారు. 1965 జనవరినుంచి ఈ బిల్లు లేకపోతే హిందీలో కార్యక్రమము జరుగవలసివస్తుందని మంత్రి అన్నారు.

ఈ బిల్లుపై తొలుత మాట్లాడిన వారిలో శ్రీయుతులు వావిలాల, వందేమాతరం రామచంద్రరావు, స్వర్ణ వేణుమ్మ, ఏ. వెంకటేశ్వరరావు, మల్లారెడ్డి, కే. రాఘవులు, రాజగోపాలనాయుడు, సర్వేశ్వరరావు, పి. వెంకటేశ్వర్లు వున్నారు.

ఈ బిల్లుకు వావిలాలఇచ్చిన సవరణపై వోటు తీసుకోగా సవరణకు 24 గురు అనుకూలురు. 53 మంది వ్యతిరేకులు వున్నందున సవరణ వీగిపోయింది.

బిల్లుకు సభవారు ఆమోదం తెలిపారు.

విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు ఎన్నికలు

నిలుపుదలచేస్తూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు: ప్రత్యర్థివర్గాలమధ్య అల్లరి: లాఠీఛార్జీ

"ఆంధ్రపత్రిక" (ప్రతినిధి))

విజయవాడ, జూలై 6: విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్‌కార్యనిర్వాహకవర్గం ఎన్నికలను నిలుపుదలచేస్తూ ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల రిజిస్ట్రార్ నిన్న ఉత్తర్వులు జారీ చేశారు.

తంతివార్తగా పంపిన యీ ఉత్తర్వులలో ఎన్నికలను ఆపివేయవలసిందిగాను, మినిట్స్, రికార్డుల పుస్తకాలను యిచ్చిన మాటాలో పున్న జాయింట్ రిజిస్ట్రార్‌కు అప్పగించవలసిందిగాను 'స్టోర్స్' కార్య నిర్వహాధికారిని రిజిస్ట్రార్ ఆదేశించారు.

విజయవాడ కో—ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ కార్య నిర్వాహకవర్గం ఎన్నికలు నిన్న మధ్యాహ్నమే జరుగవలసి వుండినది. రిజిస్ట్రార్ ఉత్తర్వులు అందడానికి ముందే ప్రత్యర్థివర్గాలవారు కార్యనిర్వాహకవర్గం—రెండుబృందాలు— ఎన్నికలను జరిపారు.

'ఆంధ్రరత్న భవనం సమావేశ మందిరం లోకి పోకుండ కొందరు సభ్యులను ఒకవర్గం వారు ఆటంకపర్చగా అల్లరి జరిగింది. ఆ సభ్యులు పట్టుదలగా లోనికి పోవడానికి ప్రయత్నించేసరికి పరిస్థితి అదుపుతప్పింది. అప్పుడు పోలీసులు లాఠీచార్జి జరిపి, రోడ్డుపై ఎవ్వరు—అడ్డంలేకుండా చేశారు. భూప్పు వాయువు ప్రయోగానికి అవసరమైన పరికరాలు సర్వేరాకూడా తెప్పించబడినవి. రోడ్డుపై సోడాసీసాలు విసరబడే టప్పటికి పొరుగు ప్రాంతంలోని ప్రజలు భయభ్రాంతులయ్యారు.

ఒక వర్గంవారు శ్రీ వై. రాఘవరావు నాయుడు అధ్యక్షతన ఆంధ్రరత్న భవన్ సమావేశ మందిరములో సమావేశము కాగా, మరొక వర్గంవారు స్టోర్స్ అధ్యక్ష వదవి నుండి విరమిస్తున్న శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ అధ్యక్షతన ఏ. ఎం. ఇ. భవనం ఆవరణలో సమావేశమైనారు. రెండువర్గాల వారు డైరెక్టర్ల బృందాలను ఎన్నుకున్నారు.

పోలీసు సూపరింటెండెంటు శ్రీ హనుమంతనాయుడు, శ్రీ శరణ్యన్ (ఎ.ఎస్.పి.) సబ్—కలెక్టరు శ్రీ విజయరాఘవన్ గార్లు అల్లరి జరిగిన చోటికి వచ్చారు. భవనంవద్ద 200 మంది పోలీసులను వుంచారు. సమావేశ మందిరం లో వుండిన శ్రీ జి. ఎస్. రాజును సాయంత్రం పోలీసు బందోబస్తుతో ఆయనయింటికి తీసుకవెళ్లారు.

ఆహార పరిస్థితిపై 8 న ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, జూలై 6: ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 8 వ తేదీన మద్రాసులో జరుగనున్న సివిల్ సప్లయిల సమీక్షనర్ల సమావేశం అయిన తరువాత ఆహార పరిస్థితిని గురించి చెప్పగలమని నేడు అన్నారు. తాము కేంద్ర ఆహారమంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యంతో నిన్న 'మొన్న వర్షాలు జరిపామన్నారు. ఈ విషయాంపై 8 న ప్రకటన చేయగలమని చెప్పారు.

స్క్రాంటన్‌కు లాడ్జ్ మద్దతు

హరిస్‌బర్గ్, జూలై 6: అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థిగా నిలబడటానికి ప్రయత్నిస్తున్న శ్రీ విలియమ్ స్క్రాంటన్‌కు శ్రీ హెన్రీకాబట్ లాడ్జ్ మద్దతు లభించింది.

శ్రీ లాడ్జ్ తనకు ప్రత్యేక సంబంధాలు గా పని చేయడానికి అంగీకరించినట్లు శ్రీ స్క్రాంటన్ నేడు ప్రకటించారు.

రిపబ్లికన్‌పార్టీలో ఈ అభ్యర్థిత్వంకోసం నెలెటర్ గోల్డ్‌వాటర్‌కు, శ్రీ స్క్రాంటన్‌కు మధ్య పోటీ కొనసాగుతోంది.

అమెరికాలో దారిద్ర్యం

శ్వేతజాతులలోనే ఎక్కువ బీదవాళ్లు

న్యూయార్కు, జూలై 6: అమెరికా జనాభా 20 కోట్లు: ఇందులో 10 లక్షల మంది వాళ్లనేళ్లు పరిగా లోపలకుపోని దరిద్రులు వున్నారు ఇట్లా దారిద్ర్యబాధ అనుభవిస్తున్నవారిలో 6 లక్షలు తెల్లవాళ్లు. వీరి సంఖ్య 8 లక్షలుదాకా వుండుండని ఇటీవలి అంచనాలవల్ల తేలింది.

సాలుకు 3 వేల డాలర్లు సంపాయించిన వారికే కొంకమాదిరిగా జీవనం జరుగుతుంది. అంతకుతోపు అర్థసగలవారంతా దరిద్రులక్రిందనే లెక్క. ఇట్టివారు శ్వేతేతరులలో 2 లక్షలమంది మాత్రమే వున్నారు. దీనినిబట్టి అమెరికాలోనీగ్రోలు దారిద్ర్యంతో కొట్టుకుపోతున్నారనేవాళ్ల సరియైన దికాదని తేలుతున్నది.

అమెరికాలో ఈ కాస్త దారిద్ర్యాన్నిగూడా రూపుమాపడానికి అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్ పూనికవహించి పనిచేస్తున్నారు.

ఇప్పుడు వెంటనే సహాయం అవసరమైనవారు తక్కిన మొత్తం 10 లక్షలమందిలోను 86 వేలమంది తక్షణం పని లభించే సౌకర్యాలు వున్నాయని అమెరికా అంతరంగిక కార్యదర్శికి శ్రీ స్టీవార్డ్ ఉడల్ అన్నారు.

అమెరికాలో పట్టణాలలోనే దారిద్ర్యం సమస్యవుంది.

మలేషియా రక్షణకు ఆర్థిక సహాయం

లండన్‌సభలో అభ్యర్థనకు టుంకు సంకల్పం

కౌలాలంపూర్, జూలై 6: లండన్‌లో జరుగనున్న కామన్‌వెల్త్ ప్రధానుల సభలో ప్రధాని టుంకు అబ్దుల్‌రహమాన్ మలేషియా రక్షణకుగాను అవసరమైన ఆర్థిక సహాయాన్ని చేయవలసిందిగా అర్థిస్తారని మలేషియా ఉప ప్రధాని టున్ అబ్దుల్ రజాక్ నేడు ఇచ్చట వెల్లడిచేశారు.

మలేషియా ప్రజా ప్రతినిధుల సభలో మాట్లాడుతూ, ఆయన టోక్యోలో జరిగిన మాపిలిండో సమావేశాన్ని గూర్చి మాట్లాడారు. ఆ సమావేశం విఫలమైంది. ఇప్పుడు మనం ఆలిదీర్ఘకాలం యుద్ధపు బెదురును తట్టుకొనడానికి సిద్ధంకావాలి అన్నారు.

శ్రీ థామస్ నాటెన్

వాషింగ్టన్, జూలై 4: భారత్‌కు తమ ప్రతినిధివర్గం డిప్యూటీ డైరెక్టరుగా శ్రీ థామస్ నాటెన్‌ను నియమించినట్లు అంతర్జాతీయ అభివృద్ధి ఏజన్సీ ప్రకటించింది.

దాన్ సంఘం నివేదిక పై చర్యలు

రామకిషన్ హామీ

చండీగఢ్, జూలై 6: దాన్‌సంఘం నివేదికను అనుసరించి జరుగవలసినది త్వరగా జరిగేటట్లు చేయటం తమ తక్షణ కర్తవ్యమని పంజాబు కొత్త ముఖ్యమంత్రి రామకిషన్ అన్నారు.

ముఖ్య మంత్రిత్వం స్వీకరించిన కొంతసేపటికే రేడియో ఒక ప్రకటనలో శ్రీ రామకిషన్ ఇలా అన్నారు: పరిపాలన పైన పటిష్టమైన పరిపాలన ఏర్పడటానికీ, ఆ రిత్యా ప్రజలలో ధైర్య విశ్వాసాలు కలిగించటానికీ, ఈ లాన్సు భగ్నంచేసే ఘటనా నిన్న తొలగించటానికీ సావకాశం కలిగేందుకు ఇది అత్యంతావశ్యకం. న్యాయం జరిగితీరాలి. ప్రజాప్రయోజనాలను కాపాడితీరాలి.

ఈ వ్యవహారంలో కొంతమంది ఉద్యోగులూ ఇతరులూ కష్టనష్టాలకు గురికావచ్చు. అయితే ఏదైన తీసుకున్నాకూడా ప్రతీకార బుద్ధితో కాదనిమాత్రం నేను హామీ ఇస్తున్నాను.

(సజాతీయతంలోనూ, ఉద్యోగులలోనూ ఉన్నత ప్రవర్తనా ప్రమాణాలను పునరుద్ధరించటానికి త్వరగా చర్యలు తీసుకోవటం అవసరమని గుర్తించాలి.

వ్యవసాయం, పరిశ్రమలూ మరింత సాధ్యగ్రాయకం అయేటట్లూ సాంఘిక సేవలు మరింత నిస్పృహగా ఉండేటట్లూ చేయగలరా, శక్తి, మన ప్రజలకు పుష్కలంగా వున్నాయి.

వారి చైతన్యానికి దీటుగా న్యాయధర్మాధిపత్యం ప్రభుత్వం వారికి లభిస్తే, వారి శక్తియుక్తులు నిర్మాణాత్మకంగా వినియోగమై ఉన్నత లక్ష్యాలను సాధించగలవు. నా సహచరులు సహాయ సహకారాలతో అటువంటిది వారికి అలవరచేయటానికి శాయశక్తులా కృషి జేస్తానని మాట ఇస్తున్నాను.

ఈ పదవీ స్వీకార సమయంలో నా తప్పునా, నా సహచరుల తరఫునా సాధ్యమైనంత వరకు ఈ రాష్ట్ర ప్రజలకు ప్రాయశ్చిత్తం చెందేశాన్ని ఇస్తున్నాను. చరిత్రలో సంధిదశ భారతదేశపు 'ఇడ్డన్‌పాన్తంగా' వాడికెక్కిన సమాధానాన్నైతరి రాణించిందికూడా ఈ పేజీలోనే అనేది అందరూ గుర్తుంచుకోవాలి.

ప్రభుత్వ వ్యాపార సంస్థకు సహాయం

లండన్, జూలై 4: బ్రిటన్‌లో టెక్స్‌టైలు యంత్రాల కొనుగోలు అవసరాలకు గను భారతప్రభుత్వ వ్యాపార సంస్థకు (ఎస్. టి. సి) అర్థికమైన సహాయాన్ని తేకూర్చడానికి బ్రిటన్‌లో యూనియన్‌లాండు బ్యాంకు అంగీకరించింది. ఇందుకు సంబంధించిన ఒప్పందాన్నిగూడా వ్రాసుకుంది.

మెక్సికో కొత్త అధ్యక్షుడు

మెక్సికో సిటీ, జూలై 6: ప్రస్తుతం అధికారంలో వున్న "విప్లవ వ్యవస్థాపక అభ్యర్థి శ్రీ గస్టావో దియాజ్ ఆర్డజ్ నిన్నజరిగిన మెక్సికో అధ్యక్ష ఎన్నికలలో అధిక సంఖ్యాబలంతో గెలిచినట్లు ఇంతవరకు తెలిసిన ఓట్ల లెక్కింపుమూలంగా తేలింది.

అమెరికాతో సత్సంబంధాలు: రష్యాసలహా పైకాస్ట్రోయత్నం

న్యూయార్క్, జూలై 6: లాటిన్ అమెరికా విప్లవ వర్గాలకు సాధనసంపత్తి సమకూర్చడంవంటి కార్యక్రమాలను క్యూబా నిలిపివేయగలదని, అయితే క్యూబా ప్రవాసుల విషయంలో అమెరికాకూడా ఆవిధంగానే వ్యవహరించాలని క్యూబా ప్రధాని శ్రీ ఫిడెల్ కాస్ట్రో హవానాలో జరిపిన గోష్ఠిలో వెల్లడించినట్లు 'న్యూయార్క్ టైమ్స్' నేడుప్రచురించింది.

"న్యూయార్క్‌టైమ్స్" హవానాలోని తన విలేకరిపంపిన వార్తను ప్రచురించింది. అమెరికాతో సంబంధాలు సుదృఢతరం చేసుకోడానికి కాస్ట్రో గట్టిప్రయత్నం జరుపుతూన్నారని కూడా న్యాయ్యానిచ బయటపడుతున్నది.

క్యూబా— అమెరికాల మధ్య జరుగగల ఒడంబడికను అంతర్జాతీయ పర్యవేక్షణలో అమలు పరిచేందుకుకూడా కాస్ట్రో తన అంగీకారం తెల్పినట్లు "న్యూయార్క్ టైమ్స్" విలేకరి తెలియపరిచారు.

అమెరికాలోని రాజకీయ పరిస్థితి సత్సంబంధాల పునఃస్థాపనను క్లిష్టతరం చేస్తుందని కాస్ట్రో గ్రహించారట.

క్యూబాకు ముఖ్య మిత్రరాజ్యమైన సోవియట్ రష్యా, అమెరికాలో సంబంధాలు మెరుగు పరచుకోవలసిందని క్యూబాకు సలహా యిస్తున్నట్లు కూడా కాస్ట్రో సూచించి వున్నట్లు విలేకరి తెలియజేశారు.

మదురకు కామరాజు ఆగమనం

విమానాశ్రయంవద్ద ప్రముఖుల స్వాగతం

మదురై, జూలై 6: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజు వేటికిలయం విమానంలో మద్రాసునుంచి ఇక్కడకు వచ్చారు

మదురజిల్లా (పట్టణ) కాంగ్రెసు అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడుఅయిన శ్రీఎస్. ఎం. అర్. సుబ్బరామన్, మదురజిల్లా (గ్రామీణ) కాంగ్రెసు అధ్యక్షుడు రామన పరిషత్తు సభ్యుడుఅయిన శ్రీ ఎస్. ఆర్. త్యాగరాజన్, తదితర స్థానిక కాంగ్రెసునాయకులు విమానాశ్రయంవద్ద ఆయనకు స్వాగతం చెప్పారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. దినమణి, పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎస్. ఎం. డియాజ్ కూడా విమానాశ్రయానికి హాజరయ్యారు.

తదుపరి శ్రీ కామరాజు దక్షిణాదిజిల్లాలలో పర్యటించేందుకు కుర్తాళం కు బయలుదేరి వెళ్లారు. ఆయన ఈ 14 వ తేదీన ఇక్కడకు తిరిగివచ్చి, ఆ సమర్థుడు మద్రాసుకు బయలుదేరి వెడతారు.

మూలపై చైనా పరిగణన

పారిస్, జూలై 6: స్వతంత్ర మూలాల రాజ్యాన్ని చైనా వేడు గుర్తించింది.



దేవకరన్ నాన్‌జి బ్యాంకింగ్ కంపెనీ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: దేవకరన్ నాన్‌జి బిల్డింగ్స్,
17, హార్నిమన్ సర్కిల్, ఫోర్ట్, బొంబాయి-1.
ప్రవీణ్‌చంద్ర వి. గాంధి మానేజింగ్ డైరెక్టరు

మద్రాసులోని మా 2 కార్యా

కోర్టులో విచారణ వాయిదా: కోర్టు బయట తగాదా

రామ్ప్యారాపై అఘాయిత్యం కేసు

మీరట్, జులై 6: రాంప్యారాపై అఘాయిత్యం కేసులో విచారణ వాయిదా పడినవెంటనే కోర్టుబయట సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ అనుయాయులు శ్రీ రాంప్యారా అనుయాయులు శిఖపట్ల గోత్రం వర్ధతులకు ఉపద్రవించారు.

ఇరువర్గాలవారు విడివిడిగా, ప్రక్క నిలబడాలు చేసుకుంటూ, ముఖా ముఖీగా లగాడాకు పిడ్డవడేసరికి కొంతమంది పెద్దలువచ్చి వారిని విడదీసిన కారణంగా, పెద్ద సంఘర్షణగా మారే పరిస్థితి తప్పిపోయింది.

నేటి విచారణను దర్శించడానికి వచ్చిన జనంతో కోర్టు క్రిక్కిరిసిపోయింది. ఐ. పి. సి. 307, 120 (బి) సెక్షన్లక్రింద ముద్దాయిలకు సమన్లు జారీ అయినాయి.

సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్, ఆయన కుమారుడు, శాంత, త్రిలోకాలతో సహా ఇతరులు కలిసి 1963 జులై 17 న రామ్ప్యారాను హత్యచేయడానికి కుట్ర పన్నినట్లు శ్రీరాంప్యారా తన ఫిర్యాదునందు ఆరోపించారు.

[కర్నల్‌లో శ్రీరామ్ ప్యారాపై అరోజున దాడి చేసుకోబడింది.]

సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్, ఆయన కుమారుడు శ్రీ సురేందర్ సింగ్, శ్రీ జోగేందర్ సింగ్, (కర్నల్‌లో అడ్వకేట్), శ్రీ విషన్‌సింగ్‌లుకోర్టుకు వచ్చారు. ఫిర్యాదీయొక్క లాయర్ శ్రీ బాల్‌రాజ్ త్రిఖా కోర్టులో ముద్దాయిలుగా వీరి ఉనికిని రికార్డు చేయవలసిందిగా కోరారు.

అయితే అందుకు శ్రీ కైరాన్‌యొక్క న్యాయవాది శ్రీ నూరుద్దీన్ అహ్మద్ అభ్యంతరం తెలిపారు. కోర్టువారి ఉనికిని గూర్చి న్యాయస్థానంవారు గుర్తించేందుకు వీలులేకున్నారు.

సర్దార్ కైరాన్ ఏమి, ఇంకా ఇతరులేమి కోర్టువారు జారీచేసిన సమన్లు అందుకొన్నవారని అందువల్ల వారి ఉనికిని రికార్డు చేయవలసి వున్నదని శ్రీ త్రిఖా విన్నవించుకున్నారు. సెషన్స్‌కోర్టునుంచి 'స్టే' ఉత్తర్వు లభించేవరకు తప్ప జిల్లా మేజిస్ట్రేటు ఈ సందర్భంలో ఇట్లా గాక ఇంకో విధంగా నడిచే వీలులేదనికూడా శ్రీ త్రిఖా వాదించారు.

వారి ఉనికిని రికార్డు చేయవలసిందిగాకోరుతూ శ్రీ త్రిఖా ఒక పత్రాన్నిగూడా దాఖలు చేశారు.

అప్పుడు శ్రీ నూరుద్దీన్ అహ్మద్ ఇట్లా వాదించారు. తాను ఈ విచారణను విల్చుదల చేయవలసిందిగా కోరుతూ సెషన్సుకోర్టులో దరఖాస్తు పెట్టుకొని వున్నానని, దని సంగతి ఏమిటో తేలేదాకా, ముద్దాయిల ఉనికిని రికార్డు చేయడానికి వీలులేదని ఆయన విన్నవించుకున్నారు.

ఈ సందర్భంగా శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ న్యాయవాది శ్రీ నూరుద్దీన్ అహ్మద్ పెట్టుకున్న దరఖాస్తుపై ఉత్తర్వు జారీచేస్తూ మీరట్ జిల్లా మేజిస్ట్రేటు శ్రీ బిషన్ నారాయణ్ టాండన్ ఈ కేసు విచారణను జులై 21 దాకా వాయిదా వేశారు.

జూన్ 2 న జిల్లా మేజిస్ట్రేట్ జారీచేసిన ఉత్తర్వులపై తాను సెషన్సుకోర్టులో వేసి వున్న రివిజన్ దరఖాస్తు సంగతి ఏమిటో తేలేదాకా ఈ కేసు విచారణను ఆపివుంచవలసిందిగా శ్రీ నూరుద్దీన్ అహ్మద్ ఇప్పుడు ఈదరఖాస్తువేశారు.

బట్టల మిల్లుల్లో 9 గంటలు పని

ప్రభుత్వం ఆలోచన

న్యూఢిల్లీ, జులై 6: బట్టలమిల్లులో ఆదివారంనాడు సంభవించిన విపత్తిని తొలగించి, వారంరోజులలో ఏదో ఒక రోజున ప్రతి కార్మికునికి "లీవ్ నష్టే ఏర్పాటుచెయ్యాలని, ఇప్పటిలాగా రోజుకు 8 గంటల పని బదులు 9 గంటలు పనిచేసేట్లు చూడాలని భారత ప్రభుత్వంవారు ఒక ప్రతిపాదనపై ఆలోచన చేస్తున్నారు.

తొమ్మిదోగంట పనికి "జరద్ ఛెడ్" ఇచ్చే ఏర్పాటు వుంటుంది.

అంటే బట్టల మిల్లుల్లో వారానికి 54 గంటలు చొప్పున ప్రతి కార్మికుడు పనిచేయవలసిన పద్ధతిని ఏర్పాటు చేస్తారన్నమాట.

మూడవ ప్రణాళికలో వస్త్రోత్పత్తి విషయమై ఏర్పాటుచేసిన సమావేశాన్ని సరించేందుకు వీలుగా ఉత్పత్తిని అధికం చేయించడానికి ఈ ఆలోచన జరుగుతున్నది.

ఈ ప్రతిపాదన ఈనెల 29, 30 తేదీలలో బెంగుళూరులో జరిగే భారత కార్మిక మహాసభలో చర్చలు జరుగుతాయి.

మూడవ ప్రణాళిక కాలంలో బట్టల మిల్లులో 5800 మిలియన్ గజాల వస్త్రం ఉత్పత్తికావాలని నిర్ణయించి వున్నారు.

1963 లో 4837 మిలియన్ గజాలు నూల్రమే ఉత్పత్తి అయింది. మిగిలినకాలంలో 1000 మిలియన్ గజాల వస్త్రాన్ని ఉత్పత్తి చేయవలసి వుంది.

బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ భారతదేశానికి చేస్తున్న ప్రసారాలను నిర్వహిస్తున్నారు: నిల్చున్నవారు (ఎడమనుంచి) శ్రీయుతులు బి. రాయ్, ఎ. హసన్, ఆర్. భారతీయ పి. యల్. వహ్వా, ఎ. రామ్‌పాల్. కూర్చున్నవారు (ఎడమనుంచి): శ్రీయుతులు వి. ఆర్. కృష్ణమూర్తి, ఎం. ఎస్. కౌల్, డి. హెచ్. ఎ. హెచ్ట్రాయిడ్ (బి. బి. సి. భారతీయ కార్యక్రమాల నిర్వాహకుడు), జి. యస్. జోషీ, జి. సి. కౌశిక్. —యు. పి. ఐ.)

ఆఫ్రికా సమస్యల పట్ల శ్రీ॥ శ్రీ॥ నెహ్రూ శ్రద్ధ

జనవరిలో కలకత్తా సభకు పంపిన సందేశం వివరాలు

కలకత్తా, జులై 7: ఆఫ్రికా ఖండంలో నూతనమైన, స్వతంత్రరాజ్యాలు అవతరించడం ప్రపంచచరిత్రలో గొప్ప విశేషం అంటూ జనవరిలో శ్రీ నెహ్రూ పంపి వున్న సందేశం నిన్న బయటకు వచ్చింది.

శ్రీ నెహ్రూ ఈ సందేశాన్ని ఆసియా ఆఫ్రికా వ్యవహారాల పరిషత్తువారికి 1964 జనవరిలో పంపించారు. ఈ సంస్థవారు అప్పుడు "నేటి ఆఫ్రికా" అన్న విషయమై చర్చ జరిపించడానికి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కాని కలకత్తాలో అల్లర్ల మూలంగా ఈ సమావేశం జరగలేదు.

పోతే నిన్న మలవి అవతరణ సందర్భంలో ఈ పరిషత్తువారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ సందర్భంలో ఈ సంస్థ కార్యదర్శి డా. సుకుమార్ మిత్రా, 1964 జనవరిలో శ్రీ నెహ్రూ పంపిన సందేశాన్ని చదివి విన్పించారు.

అందులో ఈ విధంగావుంది: "స్వతంత్ర ఆఫ్రికా చైతన్యంలోను, శక్తిలోను నిండి వుంది. ప్రపంచ వ్యవహారాలలో దినదిన ప్రవర్ధమానం అయ్యే పాత్రను నిర్వహిస్తుంది. అందువల్ల ఆఫ్రికా సమస్యలను గూర్చి పరిశీలన, పరిశోధన ఇప్పుడు చాలా అవసరం. ఇందువల్ల వారిని మనం అవగాహన చేసుకోగల్గుతాము."

'భారత శ్రేష్ఠుని స్మృత్యర్థం' నెహ్రూపై రష్యాలో వార్తాచిత్రం

ఇది ఇట్లావుండగా రష్యాలో శ్రీ నెహ్రూను గురించి ఒక చలనచిత్రం తయారు చేయబడినది. దీనికి "భారత శ్రేష్ఠుని స్మృత్యర్థం" అని నామకరణం చేశారు.

ఈ చిత్రంలో శ్రీ నెహ్రూ "విశ్వప్రఖ్యాత రాజకీయవేత్త, శాంతిప్రియుడు, రష్యాకు కూర్చిన మిత్రుడు" అని వర్ణింపబడినారు.

శ్రీ నెహ్రూ అంతిమయాత్ర, ఆయనకు భారతప్రజల అశ్రుపూర్ణమైన శ్రద్ధాంజలి సమర్పించడంకూడా ఈ చిత్రంలో చేర్చబడినాయి.

ఢిల్లీలో అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

1965 జనవరిలో

న్యూఢిల్లీ, జులై 6: 1965 జనవరిలో ఢిల్లీలో అంతర్జాతీయ చలనచిత్రోత్సవం జరుగుతుంది.

ఈ ఉత్సవాలకు కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్‌శాఖల సంయుక్తకార్యదర్శికి శ్రీ పి. పి. భగత్ చైర్మెన్‌గా పనిచేస్తారు.

కేంద్ర సమాచారశాఖ కార్యదర్శి

న్యూఢిల్లీ, జులై 6: కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగ్‌శాఖకు శ్రీ ఎ. ఎస్. ఝూనా కార్యదర్శిగా నియమింపబడ్డట్లు తెలియవస్తున్నది. ప్రస్తుతం ఈయన రక్షణ ఉత్పత్తి శాఖలో పనిచేస్తున్నారు.

రాజధాని వార్తలు

ముఠాతత్వాలకు స్వస్తి

కాంగ్రెసు కార్యకర్తలకు ముఖ్యమంత్రి హితవు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జులై 6: ముఠాతత్వాలను, ఒక ప్రత్యేకవ్యక్తితో చేరి పనిచేసే దృష్టిని విడనాడి కాంగ్రెసుసంస్థకు చెందిన క్రమశిక్షణగల సైనికుల మాదిరిగా జంట నగరాల పౌరులకు సేవచేయాలని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న కొత్తగా ఎన్నికైన కార్పొరేషనులోని కాంగ్రెసు సభ్యులకు ఉద్బోధించారు.

ముఖ్యమంత్రి పట్టణ కాంగ్రెసు సంఘం కార్యాలయంలో కొత్తగా ఎన్నుకోబడిన కార్పొరేషన్ కాంగ్రెసుసభ్యుల నుద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, మంత్రులు శ్రీ అల్లపాటి వెంకట్రామయ్య శ్రీ మీర్ అహమద్ అలీ ఖాన్, మేయర్ శ్రీ బన్సీలాల్ గుప్తా ప్రభృతులు హాజరైనారు.

కాంగ్రెసు కార్పొరేటర్లు తమ పనిలో కుక్కలశ్రద్ధ చూపాలని, తమ ఎవార్డులను సందర్శిస్తూ ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు.

శ్రీ బ్రహ్మయ్య, శ్రీ అల్లపాటి వెంకట్రామయ్య కూడా ప్రసంగించారు.

పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ ఎర్రం నరసింహారాయణ ముఖ్య మంత్రిని, ఇతర అతిథులను అభ్యర్థించి వారికి పూలమాలలు సమర్పించారు. శ్రీ నేద్ ప్రకాష్ దుసాజు వందనసమర్పణ కావించారు.

నగల ప్రదర్శనం: రాజధానికి రాక

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జులై 6: అఖిలభారత చేతివృత్తుల మండలి తాలూకు సంచార ప్రదర్శనా విభాగం హైదరాబాదును చేరుకున్నది. ఈ ప్రదర్శనంలో వెండి, ఇతర లోహాలతో చేయబడిన ప్రాచీన జానపద ఆభరణాలన్నీ చూపబడుతున్నాయి.

ఇక్కడ గన్ ఫౌండ్రీలోని సెంట్రల్ కోఆపరేటివ్ హాల్లో ఈ ప్రదర్శనం ఏర్పాటు చేయబడుతున్నది. జులై 9 వ తేదీనుండి 14 వ తేదీవరకు ప్రదర్శనం ఉంటుంది. రోజూ సుధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటలవరకు ప్రజలు దీనిని సందర్శించవచ్చును. దీనికి ప్రత్యేక రుసుము లేదు.

మొదట ఈ ప్రదర్శనం గతనవంబరులో జైపూర్, ఇండోర్, అహ్మదాబాదు, బొంబాయి పాంబోలకు దీనిని తీసుకువెళ్ళారు.

హైదరాబాదు తర్వాత ప్రదర్శనా విభాగం బెంగుళూరు, త్రివేంద్రం మధుర, మద్రాసు, ఇతర ఉత్తర తూర్పు రాష్ట్రాలు రాజధానులకు వెళ్తుంది.

ఉత్పత్తిదార్ల సంస్థ తాలూకు రాష్ట్రమండలి 11 వ తేదీన ప్రారంభం

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 6: అఖిలభారత ఉత్పత్తిదార్ల సంస్థ తాలూకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మండలికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి జులై 11 వ తేదీ మధ్యాహ్నం 3½ గంటలకు జూబిలీ హాల్లో ప్రారంభోత్సవం జరుపుతారు ఈ మండలి హైదరాబాదునుండి పనిచేస్తుంది.

అదేరోజున అఖిలభారత ఉత్పత్తిదార్ల సంస్థ తాలూకు కేంద్ర కార్యవర్గం సమావేశ మవుతుంది.

మండలి ప్రారంభోత్సవానికి సంస్థ అధ్యక్షుడు శ్రీ హనరాజగుప్తా, వివిధప్రాంతాలకు చెందిన 50 పైచిలుకు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు హాజరవుతారు.

కాంగ్రెసు కార్పొరేటర్లు తమ పనిలో కుక్కలశ్రద్ధ చూపాలని, తమ ఎవార్డులను సందర్శిస్తూ ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు.

పరంగల్లు జిల్లాలో నెహ్రూఫిలిం ప్రదర్శన

హైదరాబాదు, జులై 6: భారత ప్రభుత్వమువారి ప్రచార సంస్థవారు ఈ వారంలో పరంగల్లుజిల్లాలో ఏర్పాటుచేసిన నెహ్రూ ఫిలిముల ప్రత్యేక ప్రదర్శనమును వెయ్యిమందికి పైగా ఇయిదీలు చూచారు. ప్రియతమ నాయకుని అంతిమయాత్ర చిత్రమును చూచినప్పుడు అనేకమంది ఇయిదీలు దుఃఖము ఆపుకోలేక ఏడ్చారు. విడుదలైన తరువాత పత్రికా రంగాన ప్రచారిస్తామని వారిలో కొంతమంది ప్రతిజ్ఞ తీసుకున్నారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి

హైదరాబాదు, జులై 6: కేంద్ర ఉక్కు గనులమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జులై 8 వ తేదీ ఉదయం ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చి కాబోటేట వెడతారు.

శ్రీమతి సీతాయుధీవర్

హైదరాబాదు, జులై 6: పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి సీతాయుధీవర్‌ను జాతీయ రైల్వే వాడుకుదార్ల సలహా సంఘం సభ్యులుగా నామినేటు చేసినట్లు తెలియింది.

న్యూఢిల్లీ, జులై 6: భారతదేశం రష్యాలమధ్య 1964 మొదటి నాలుగునెలల్లోను రు. 46 కోట్ల వ్యాపారం జరిగింది. ఇందులోదిగుమతులు రు.23కోట్లు ఎగుమతులు [illegible] 1963 [illegible] వ్యాపారంకన్నా ఇది రెట్టింపుగావుంది.

కొయ్యలతో పల్లెపాలెము

రు 3 లక్షలు తేలాయింపు

హైదరాబాద్, జులై 6: కడప జిల్లా, కోడూరులో పల్లెపాలెం పనులకు పెద్ద ప్రాధాన్యమును సాధించిన ప్రదర్శనము నిమిత్తము బడ్జెట్‌లో రు 3 లక్షలు కేటాయించినట్లు శ్రీ పి. రాజగోపాల నాయుడు పత్రికకు సమాచారమిచ్చారు. వ్యవసాయ మంత్రి తెల్పారు. [illegible] తో సంప్రదించి విరాలు తేలాయితరువాతనే వున్నందున ఈ పథకము ఇంకా మంజూరు చేయబడలేదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పల్లె అభివృద్ధి పథకాలకు పల్లెపాలెం కార్యక్రమానికి రు 6 లక్షలు కేటాయించినట్లు కూడా వ్యవసాయమంత్రి తెలియజేశారు. ఈ పథకముక్రింద నారింజ రకాలకు యూనిటుకి రు 300 లు మామిడి, పనసలాంటి ఇతర పళ్లకు యూనిటుకి రు 150 ఇచ్చి దీర్ఘకాలం అప్పులుగా ఇస్తుందంటారు.

రైళ్లకు పడకపెట్టెల ఉత్పత్తి

నాగపూర్, జులై 6: రైల్వేలో బ్రాడ్‌గేజ్‌కి సంబంధించి 145 పడక పెట్టెలను, మీటర్‌గేజ్‌కి సంబంధించి 155 పడక పెట్టెలను అదనంగా నిర్మించాలని రైల్వే శాఖవారు ఆలోచిస్తున్నారు.

మూడవప్రణాళికలో ఇంకా మిగిలివున్న వ్యవధిలో ఈ పెట్టెలను ఈ విధంగా ఉత్పత్తిచేయ్యాలని పెట్టుకున్నారు.

అట్లు 15 మంది రైల్వేవారు ఖరగ్‌పూర్—రాంచీనగర్‌లమధ్య, లక్నోగోహతీలమధ్య కొత్తబళ్ళను చేస్తారు.

అక్టోబరు 1 నుంచి బెరాసీ—ఢిల్లీలమధ్య; బెంగుళూరు జలార్‌పేటలమధ్య సరకుబళ్ళు నడిపిస్తారు.

కార్లోవివార్ ఉత్సవాలు

ఇది ఇట్లావుండగా కార్లోవివార్‌లో జరుగుతున్న చలనచిత్రోత్సవాలకు భారతప్రభుత్వం శ్రీ బిమల్‌రాయ్‌చేత "బందిని"ని పంపిస్తున్నది.

శ్రీ అబ్బాస్‌చేత "షెహర్ ఔర్ సప్నా" ను గూడా పంపిస్తున్నాము.

డాక్టర్ వృత్తి చేయండి!

విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్‌ద్వారా హోమియోపతి చదివి,గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజిద్వారా డిప్లొమాపొందండి. ప్రస్పెక్టస్ ఉచితం.

INDIAN HOMOEOPATHIC COLLEGE
ARUNDUR CITY

ఓ కప్పు మంచి కమ్మని టీ తయారుచేయడం బ్రహ్మవిద్యేం కాదు— బ్రూక్ బాండ్ టీనే వాడుచున్నారన్న ధీమావుంటే చాలు!

విడంబర రహస్యమేమీ లేదు. ఓ కప్పు కమ్మని టీ కావాలంటే ఒకటో రకం టీనే కొని వాడుతూండాలి. యీ కొనడంలోనే వుంది కిటుకంతా. మీరు బహు జాగ్రత్తగా కొనాలి!

ఎవరు అమ్మినా యీ మాత్రం ఆ మాత్రం మంచి టీనే అమ్ముతారు. కానీ మీకు పూర్తి సంతృప్తి నిచ్చే మంచిరకం టీని బ్లెండుచేసి యివ్వడానికి అనుభవం ఎంతైనా వుండాలి. అనుభవమున్న గృహిణులందరికీ టీలన్నింటిలోను బ్రూక్ బాండ్ చాలా మేలురకమని తెలుసు.

మంచి టీ, తాజా టీ, ఎంతో రుచికరమైన టీ!

రకరకాల టీని ఏర్చి బ్లెండు చేసి మంచి కమ్మని టీని మీకిచ్చుటలో బ్రూక్ బాండ్ వారి అనుభవం 60 ఏండ్ల పైమాటే! బ్రూక్ బాండ్ వారి టీ పెట్టెలు ఒక్క రోజులో 600 రకాల టీని రుచి చూస్తారు. ఇలా ఎంచిన టీలనుండే పది రకాల బ్రూక్ బాండ్ బ్లెండ్లను (blends) యిస్తున్నారు. ప్రతి బ్రూక్ బాండ్ బ్లెండుకు రుచి, సువాసన, కమ్మదనం ఓ ప్రత్యేకత! దానికి అదే సాటి!

షాపులో తాజా టీ - త్రాగేదీ తాజా టీ

ఇంతటితో అయిపోలేదు. మీరు కొనే టీ మిక్కిలి తాజాగా వుండాలని బ్రూక్ బాండ్ సేల్స్‌మెన్ దేశపు నలుమూలలా 6,00,000 షాపులకు పైగా వారానికొకవారం టీని అందిస్తున్నారు. వీటిలో మీరు కొనే షాపువుంది! అంటే మీరు కొనే బ్రూక్ బాండ్ టీ నిజంగా ఎంతో తాజాగా వుంటుంది. మీకు మంచి కమ్మని టీ నిచ్చుటకు బ్రూక్ బాండ్ వారు తీసుకొనే శ్రమ, శ్రద్ధ మరెవ్వరూ తీసుకోలేరు. ఇలా చేయుటలో బ్రూక్ బాండ్ వారికున్న అనుభవం మరెవ్వరికీ లేదు.



పరిపక్వమైన, తాజా టీ వారానికొకవారం మీ షాపులు అందుతాయి

JWTBB 1248

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras: 22244 & 21747; Hyderabad: 42703.